# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్



లోకల్ గైడ్ తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094



ప్రచురణ ,తెలంగాణ. సంపుటి : 14 సంచిక : 245, పేజీలు : 12, వెల రూ. 2, /- ఆదివారం -05 - జూలై - 2026


## మంత్రి నారా లోకేశ్ కు దక్షిణ కొరియా
# అధికారిక ఆహ్వానం...

### ద్వైపాక్షిక సంబంధాలు, పెట్టుబడుల ఆకర్షణే ప్రధాన ఎజెండా

- జూలై 5 నుంచి 11 వరకు కొరియాలో పర్యటన
- ఎల్జీ, హ్యోసంగ్ వంటి దిగ్గజ సంస్థలతో కీలక సమావేశాలు
- సీఐఐ భాగస్వామ్య సదస్సు కోసం కొరియాలో ప్రత్యేక రోడ్ షో



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మిగతా 2 లో

# కొత్త పేర్లు పంపే ప్రసక్తే లేదు

### పార్టీ పేరు మార్చాలంటూ ఈసీ ఆదేశం.. ఘాటుగా స్పందించిన కవిత

- 15 రోజుల్లోగా మూడు ప్రత్యామ్నాయ పేర్లను సమర్పించాలని కవితకు ఈసీ సూచన
- కొత్త పేర్లు పంపకపోతే పార్టీ దరఖాస్తును క్లోజ్ చేస్తామని హెచ్చరిక



హైదరాబాద్: సొంత పార్టీ స్థాపనతో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త ప్రస్థానాన్ని ప్రారంభించాలనుకున్న మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవితకు కేంద్ర ఎన్నికల సంఘం మిగతా 2 లో

## ప్రియాంక గాంధీ వదిన వర్సెస్ 90 ఏళ్ల వృద్ధురాలు.. ఉత్తరాఖండ్ భూవివాదంపై బీజేపీ దాడి!

- ఉత్తరాఖండ్‌లో 4 హెక్టార్ల భూవివాదం
- సాయిరా వాద్రా, నస్రీన్ మధ్య ల్యాండ్ ఫైట్
- కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆత్మాహుతి హెచ్చరిక
- రాబర్ట్ వాద్రా బంధువులపై బీజేపీ ఆరోపణలు
- ఉత్తరాఖండ్ హైకోర్టు సీరియస్ ఆదేశాలు

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని ఉధమ్ సింగ్ నగర్‌లో ఉన్న 4 హెక్టార్ల వివాదాస్పద భూమి చుట్టూ సాగుతున్న భూ వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా వదిన మిగతా 2 లో




## అమెరికా కథనాలన్నీ అవాస్తవం: ఇజ్రాయెల్

ఇరాన్ అగ్రనేతలను ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుందంటూ ఇటీవల న్యూయార్క్ టైమ్స్ కథనం



- అమెరికా ఉప్పందించడంతో ఇరాన్ అప్రమత్తమైందని వెల్లడి
- ఈ వార్తలను తీవ్రంగా ఖండించిన ఇజ్రాయెల్
- పూర్తిగా అవాస్తవాలని వివరణ

## టెలిగ్రామ్‌కు కేంద్రం సీరియస్ వార్నింగ్.. 15 రోజుల్లో నివేదికకు ఆదేశం!



- పైరసీ కంటెంట్‌పై టెలిగ్రామ్‌కు కేంద్ర సమాచార శాఖ హెచ్చరిక
- 15 రోజుల్లోగా చర్యలు తీసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశం
- భారత క్రియేటర్ ఎకానమీ, సినీ పరిశ్రమ పరిరక్షణే లక్ష్యం

# వారసత్వ భూములపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం..



- ఇక ఆఫీసుల చుట్టూ తిరగనక్కర్లేదు!
- వారసత్వ భూములకు ఆటో మ్యుటేషన్ విధానం అమలు
- రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే రెవెన్యూ రికార్డుల్లో వారసుల పేర్లు
- మ్యుటేషన్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే అవస్థలకు చెక్
- రూ.10 లక్షల లోపు విలువైన భూమికి స్టాంప్ డ్యూటీ కేవలం రూ.100
- వీలునామా లేకపోతే రిజిస్ట్రేషన్ సమయంలో ఎఫ్ఎంసీ తప్పనిసరి

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వారసత్వంగా సంక్రమించిన వ్యవసాయ భూముల బదలాయింపు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఇప్పటికే నామమాత్రపు స్టాంప్ డ్యూటీతో రిజిస్ట్రేషన్లకు అనుమతించిన

# రాజకీయాల్లో 20 ఏళ్లు..

## భావోద్వేగ పోస్ట్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి


### తెలంగాణ పునర్నిర్మాణ శ్రామికుడిగా పనిచేస్తానని హామీ



- రాజకీయాల్లో 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి
- మిడ్జిల్ రేవంత్ రెడ్డి నుంచి రేవంతన్నగా తన ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న సీఎం
- తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన రాజకీయ ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకున్నారు. ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆయన శనివారం సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ చేశారు. తన సుదీర్ఘ ప్రయాణాన్ని మిగతా 2 లో



## ఈ నెల 20 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..

- కీలక బిల్లులు, రాజకీయ సమీకరణాలపై ఉత్కంఠ
- జులై 20 నుంచి ఆగస్టు 13 వరకు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు
- మారుతున్న రాజకీయ సమీకరణాల నడుమ జరగనున్న భేటీ
- మహిళా రిజర్వేషన్, ఒకే దేశం ఒకే ఎన్నిక బిల్లులు అజెండాలో ఉండే అవకాశం
- శివసేన, తృణమూల్ రెబల్ ఎంపీల విలీనంతో ఎన్డీయే బలం పెరిగే ఛాన్స్
- తీవ్ర నేరాల్లో జైలుకెళ్లే పదవులు రద్దు చేసే బిల్లును ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం

## 23 మందిని ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం!

యూఏపీఏ కింద ఉగ్రవాదులుగా ప్రకటించిన కేంద్రం

వీరిలో 17 మంది పాక్ పౌరులు, ఆరుగురు భారతీయులు



- జాబితాలో జైష్, లష్కరే తోయిబా కీలక నేతలు
- ఉగ్రదాడులు, చొరబాట్లు, నిధుల సమీకరణ, నియామకాల ఆరోపణలు




- హోంశాఖ పరిధిలోని పోలీస్, జైళ్లు, ఫైర్, ఎస్పీఎఫ్ విభాగాల్లో నియామకాలు
- ఇప్పటికే 5 వేల పోస్టులకు జీవోలు జారీ.. మరో 2 వేలకు త్వరలో ఉత్తర్వులు
- ఆర్థిక శాఖ అనుమతులు రావడంతో నోటిఫికేషన్‌కు సిద్ధమైన టీఎస్ఎల్‌పీఆర్‌బీ
- రాష్ట్రం ఏర్పడ్డాక ఇది నాలుగో అతిపెద్ద పోలీస్ రిక్రూట్‌మెంట్

హైదరాబాద్: తెలంగాణలోని నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వం

## దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా
# కుప్పాన్ని తీర్చిదిద్దుతా

### గూగుల్ కంటే ఇవే ఎక్కువ సంతోషం కలిగించాయి

- గూగుల్ కంటే కుప్పం ప్రాజెక్టులే ఎక్కువ సంతోషాన్నిచ్చాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- కుప్పంలో రూ.9,322 కోట్ల విలువైన 27 పరిశ్రమలకు వర్చువల్‌గా శంకుస్థాపన
- అడిడాస్ షూస్, విమానాల తయారీ వంటి కీలక కంపెనీలతో వేల ఉద్యోగాలకు అవకాశం
- శంకుస్థాపన రోజే ప్రాజెక్టుల ప్రారంభ తేదీలను ప్రకటించిన పారిశ్రామికవేత్తలు



అమరావతి: "గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన చేసిన నాటి కంటే, ఈ కార్యక్రమాలతోనే నాకు ఎక్కువ సంతోషంగా ఉంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తన సొంత నియోజకవర్గమైన కుప్పం రూపురేఖలను మార్చే భారీ పారిశ్రామిక ప్రగతికి శ్రీకారం చుట్టిన మిగతా 2 లో

## తీవ్ర వేడికి భగభగమంటున్న అమెరికా.. 250వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు రద్దు!



- 250వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారీ వేడుకలకు సిద్ధమైన అమెరికా
- విపరీతమైన వేడి కారణంగా వేడుకలు రద్దు
- తీవ్రంగా ప్రభావితమవుతున్న విద్యుత్ వ్యవస్థ

# ఎస్ఐఆర్ ప్రక్రియపై బీఎల్ఏలకు దిశానిర్దేశం చేసిన డాక్టర్ గోదా రెడ్డి...



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి కుమార్తె డాక్టర్ గోదా విష్ణు



రెడ్డి రెండు విడతలుగా బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో అవగాహన సమావేశాలు నిర్వహించారు.మొదటి సమావేశం హనుమకొండ డీసీసీ భవన్‌లో నిర్వహించగా, 47, 60, 61, 62, 63 డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), డివిజన్ ఇన్‌చార్జీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం విశాల్ భవన్‌లో జరిగిన సమావేశంలో 51, 59 డివిజన్ల బీఎల్ఏలు, పార్టీ నాయకులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఎన్యుమరేషన్ ఫారాలను నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయడం, ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం, అవసరమైన సవరణలు చేయడం, ప్రతి అర్హత కలిగిన ఓటరికి పూర్తి సహకారం అందించడంపై డాక్టర్ గోదా విష్ణు రెడ్డి సవివరంగా మార్గనిర్దేశం చేశారు.అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రతి ఓటరు హక్కు పరిరక్షణకు బీఎల్ఏలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో సంబంధిత డివిజన్ ఇన్‌చార్జీలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత రోశయ్య జయంతి వేడుకలు



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.మాజీ ముఖ్యమంత్రి , దివంగత నేత రోశయ్య జయంతి సందర్భంగా శాసన సభ ప్రాంగణంలో రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ , విప్ అద్దంకి దయాకర్ , శాసన మండలి సెక్రెటరీ డా. నరసింహా చార్యులు , శాసన సభ సెక్రెటరీ ఆర్ . తిరుపతి, తదితరులు పాల్గొన్నారు .

## అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లస్థలాలివ్వాలని ఎమ్మెల్యేకు వినతి



నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 4 (లోకల్ గైడ్) : నిర్మల్ అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి ఆయన స్వగృహంలో నిర్మల్ జిల్లా టూజేఖ సభ్యులు కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. నిర్మల్ జిల్లా టూజేఖ సంఘ అధ్యక్షులు రమేష్ శర్మ మాట్లాడుతూ జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ రంగంలో పనిచేస్తున్నప్పటికీ, ఏ ఒక్కరికి కూడా ఇళ్ళు, ఇళ్ల స్థలాలు ఇప్పటివరకు ఇవ్వడం లేదని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటు, ప్రజా సమస్యలే పరిష్కారం దిశగా పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని అన్నారు. అలాగే జర్నలిస్టులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయల వరకు ప్రభుత్వం అందజేయాలని కోరారు. తమ హక్కుల కోసం ఎన్నో సంవత్సరాల నుండి పోరాడుతున్నప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన జర్నలిస్టులందరికీ, ఇల్లు స్థలాలు మంజూరి చేయించి, ఇళ్ళు కూడా కట్టించి ఇవ్వాలన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా తమ పోరాటాలను కొనసాగిస్తామని టూజేఖ నిర్మల్ జిల్లా కమిటీ సభ్యులు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టూజేఖ జిల్లా అధ్యక్షుడు రమేష్ శర్మ, ఉపాధ్యక్షుడు సురేష్, ప్రధాన కార్యదర్శి రాహుల్ గౌడ్, కోశాధికారి మందుల భీమేష్ తో పాటు నిర్మల్, లక్ష్మణచందా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 80 వర్ధంతి సందర్భంగా శనివారం నల్లగొండ కొమురయ్య సర్కిల్లో విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బహుజన కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే. పర్వతాలు, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండలు, లొడంగి గోవర్ధన్, ఎల్లంల సైదులు, మండే శేఖర్, శంకర్, గంగుల వంశీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ లో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం.



నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 4 (లోకల్ గైడ్) కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శనివారం ఉదయం దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆనాటి కాలంలో తెలంగాణ ప్రజలను బానిసత్వపు సంకెళ్ళ నుంచి బంధవిముక్తి చేసేందుకు పోరాటాలు చేశారని గుర్తుచేశారు. ఎంతో తెగువతో నిజాం నిరంకుశత్వాన్ని, దొరల ఆగడాలపై వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. ఇలాంటి మహనీయుల జయంతి, వర్ధంతుల కార్యక్రమాలు ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని తెలిపారు. దొడ్డి కొమురయ్య ఆశయాలను అందరూ కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాథోడ్ రమేష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ బిసి సంక్షేమ అధికారి సత్యనారాయణ, పలువురు సంఘాల నాయకులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల భద్రతకు
## అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అదిలాబాద్ జిల్లా జూలై 4 (లోకల్ గైడ్) ఈవీఎంల భద్రత, నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.శనివారం శాంతినగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాంలో అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, సీసీటీవీ నిఘా, ప్రవేశ నియంత్రణ, ఈవీఎంల నిల్వ విధానం, రికార్డుల నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎంల భద్రత, సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గోదాం వద్ద 24 గంటల భద్రతా పర్యవేక్షణ కొనసాగించాలని, సీసీటీవీ వ్యవస్థ నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్వహణ రిజిస్టర్లు, లాగ్‌బుక్‌లను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియ, నాయబ్ తహసీల్దార్, సంబంధిత రెవెన్యూ, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఆదర్శనీయం
## రెండు దశాబ్దాల రాజకీయ ప్రస్థానాన్ని పూర్తిచేసుకున్న

ముఖ్యమంత్రికి మంత్రి పొంగులేటి శుభాకాంక్షలు



హైదరాబాద్ :లోకల్ గైడ్ :హైదరాబాద్: గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు నేటితో (శనివారం) 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయన నివాసంలో ప్రత్యేకంగా కలుసుకుని పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం కేవలం ఒక నాయకుడి ప్రయాణం మాత్రమే కాకుండా, ప్రజల ఆశయాలు, సమస్యలు, తెలంగాణ హక్కుల కోసం సాగిన నిరంతర పోరాట గాథగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రజల మధ్య నుంచే ఎదిగి, ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, ప్రతి సవాలును ధైర్యంగా ఎదుర్కొంటూ తనదైన రాజకీయ ముద్ర వేసుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి గారు నిలిచారని కొనియాడారు. రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్లు ఎదురైనా ఎప్పుడూ వెనకడుగు వేయకుండా ప్రజా ప్రయోజనాల కోసం అంకితభావంతో ముందుకు సాగారని, అదే నిబద్ధత ఆయనను నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి చేర్చిందని తెలిపారు. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన లక్ష్యంగా ఆయన చూపుతున్న నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు దిక్సూచిగా మారిందన్నారు. ఇరవై ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నట్లే, భవిష్యత్తులోనూ మరింత విశ్వాసాన్ని పొందుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని, తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.

## రాయుడు పాలెం గ్రామం లో ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన ..

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ .



రాయుడు పాలెం:లోకల్ గైడ్ :గ్రామం లో శ్వెంకటేశ్వర స్వామి గుడి చైర్మన్ గా వడ్లమూడి నరసింహ రావు మరియు 5 గురు కమిటీ సభ్యులు మరియు రాయుడు పాలెం గ్రామం లో బెండాలపాడు వీరన్న వీరభద్రుడు గుడి చైర్మన్ గా కాకాని శ్రీనివాస్ రావు గారు మరియు 5 కమిటీ సభ్యులు కు శుభాకాంక్షలు తెలియజేసి, పూజా కార్యక్రమం లో పాల్గొన్న ..రాగమయి దయానంద్ఈ కార్యక్రమం లో సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాయుడు పాలెం సర్పంచ్, నాయకులు మేడా వెంకటేశ్వర రావు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, మండలం ,కార్యకర్తలు, భక్తులు ప్రజలు, మహిళా, యూత్ నాయకులు పాల్గొన్నారు...,.

# చిన్నారుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం..

"తొలిముద్ద" అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



భద్రాచలం, లోకల్ గైడ్ ( భద్రాద్రి జిల్లా బ్యూరో) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తొలిముద్ద" అల్పాహార కార్యక్రమం దుమ్ముగూడెం మండలం నరసాపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి తెల్లం సీతమ్మ ముఖ్య అతిథులుగా హాజరై అంగన్‌వాడీ చిన్నారులకు అల్పాహారం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య పోషకాహారం అందించడం, వారి శారీరక--మానసిక వికాసానికి తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన పోషకాహారం అందేలా ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తెల్లం హరి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## చెఫ్ రణవీర్ బ్రార్‌తో
## ఫిలిప్స్ వన్‌చెఫ్ బిర్యానీ ప్రీమియర్ లీగ్ ముగింపు




కుత్బుల్లాపూర్ జులై 04 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్‌లోని విజయ్ సేల్స్‌లో నిర్వహించిన గ్రాండ్ ఫినాలేతో ఫిలిప్స్ డొమెస్టిక్ అప్లయన్సెస్ తయారీ సంస్థ 'వర్సుని ఇండియా' చేపట్టిన 'వన్‌చెఫ్ బిర్యానీ ప్రీమియర్ లీగ్' విజయవంతంగా ముగిసింది. భారతీయ బిర్యానీ సంప్రదాయాన్ని, దానిలోని వైవిధ్యాన్ని జరుపుకోవడానికి ఆహార ప్రియులు, కంటెంట్ క్రియేటర్లు, మీడియా మిత్రులు మరియు వంట నిపుణులు ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చారు. ప్రముఖ సెలబ్రిటీ చెఫ్ రణవీర్ బ్రార్ మరియు ప్రముఖ తెలుగు నటి తేజస్వి మదివాడ ముఖ్య అతిథులుగా హాజరై, దేశవ్యాప్త ఓటింగ్ ద్వారా ఎంపికైన 'ఇండియాస్ ఫేవరెట్ బిర్యానీ'ని వేదికపై ప్రకటించారు.ఈ ప్రచారంలో హైదరాబాద్, అవధి, కోల్‌కతా, బాంబే, సింధీ, కశ్మీరీ, కాన్పురీ, బెంగళూరు మరియు గోవా ఫిష్ బిర్యానీలపై వినియోగదారులు చూపిన ఉత్సాహం, వారి మధ్య ప్రాంతీయ అభిమానాన్ని మరియు ఆరోగ్యకరమైన పోటీని పెంచింది. వన్‌చెఫ్ అనే వంట పరికరం, భారతీయ వంటకాలకు అవసరమైన అన్ని పనులను ఒకే చోట సులభంగా చేయగలదని ఈ వేదిక ద్వారా తెలియజేశారు. గ్రాండ్ ఫినాలేలో నిర్వహించిన లైవ్ డెమో ద్వారా, రకరకాల ప్రాంతీయ వంటకాలను ఇంట్లోనే సులభంగా ఎలా తయారు చేసుకోవచ్చో చూపించారు.ఈ సందర్భంగా వర్సుని ఇండియా చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ పూజా బైడ్ మాట్లాడుతూ, ఆహారంతో ప్రజలకు ఉన్న లోతైన భావోద్వేగ అనుబంధాన్ని ఈ లీగ్ వేడుకగా మార్చిందని పేర్కొన్నారు. భారతీయ వంటిళ్ల రోజువారీ వాస్తవాల నుండి స్ఫూర్తి పొందిన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తూ, వినియోగదారులకు అర్థవంతమైన అనుభవాలను అందించాలనే తమ నిబద్ధతను వర్సుని ఇండియా కొనసాగిస్తుందని సంస్థ స్పష్టం చేసింది. హైదరాబాద్ బిర్యానీ భారతీయులకు అత్యంత ఇష్టమైన బిర్యానీగా నిలిచింది.

## బాల్కంపేటలో ఘనంగా ప్రారంభమైన 'ది పార్క్ అరేబియన్ మండి'... ప్రకృతి ఒడిలో అరేబియన్ రుచుల ఆహ్లాదకర అనుభూతి -నీలం గురు ప్రసాద్



హైదరాబాద్ జులై 04 (లోకల్ గైడ్ ప్రతినిధి)హైదరాబాద్ నగరంలోని బాల్కంపేటలో అరేబియన్ వంటకాల ప్రియులకు మరో ప్రత్యేక గమ్యంగా 'ది పార్క్ అరేబియన్ మండి' రెస్టారెంట్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. హర్తారా కాంప్లెక్స్ మొదటి అంతస్తు, బాల్కంపేట రోడ్, అమీర్‌పేట్ వైన్ మార్ట్ ఎదురుగా, ఏఏఏ సినిమాస్ (సత్యం థియేటర్) సమీపంలో ఏర్పాటు చేసిన ఈ రెస్టారెంట్‌ను నీలం గురు ప్రసాద్, సౌజన్య, జలంధర్ యాదవ్, పవన్ కుమార్ యాదవ్, నిఖిల్ యాదవ్ సంయుక్తంగాప్రారంభించారు.అరేబియన్ వంటకాల అసలైన రుచిని ఆహ్లాదకరమైన ప్రకృతి వాతావరణంలో ఆస్వాదించేలా రూపొందించిన ఈ రెస్టారెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పచ్చని మొక్కలు, అటవీ వాతావరణాన్ని తలపించే ఇంటీరియర్, ప్రశాంతమైన పరిసరాలు సందర్శకులకు ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తాయి.రెస్టారెంట్‌లో అత్యుత్తమ నాణ్యత కలిగిన ఏ-1 బాస్మతి బియ్యంతో మాత్రమే మండి వంటకాలను సిద్ధం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి వంటకాన్ని అత్యున్నత ప్రమాణాలతో తయారు చేస్తున్నామని పేర్కొన్నారు.అనుభవజ్ఞులైన చెఫ్‌ల పర్యవేక్షణలో సాంప్రదాయ అరేబియన్ రుచులను ఆధునిక శైలిలో వినియోగదారులకు అందిస్తున్నామని తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి ప్రశాంతమైన వాతావరణంలో రుచికరమైన మండి వంటకాలను ఆస్వాదించేందుకు 'ది పార్క్ అరేబియన్ మండి'నిసందర్శించాలనినిర్వాహకులుఆహ్వానించారు.రుచి, నాణ్యత, పరిశుభ్రత, ఆతిథ్యానికి కొత్త నిర్వచనంగా నిలిచే ఈ రెస్టారెంట్ నగరంలోని ఫుడ్ లవర్స్‌కు ప్రత్యేక గమ్యస్థానంగా మారుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజా విప్లవ గాయకుడు
## కామ్రేడ్ అరుణోదయ నాగన్నకు ఘన నివాళి.



లోకల్ గైడ్. ఖమ్మం.ఖమ్మం జిల్లా ఎంఎల్ పార్టీ కార్యాలయంలో నివాళులర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం జిల్లా ప్రజా విప్లవ గాయకుడు, ఉద్యమ కళాకారుడు, కామ్రేడ్ అరుణోదయ నాగన్న ఈ రోజు అనారోగ్యంతో కన్నుమూయడం అత్యంత విషాదకరం. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలతో ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు, సహచరులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వారి ఆత్మ శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్ధించారు

# దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా ఘనంగా చెస్ పోటీలు

విద్యార్థులతో చెస్ ఆడి పోటీలను ప్రారంభించిన సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కోటేశ్వర్



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 4 దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని మానస ఫంక్షన్ హాల్‌లో అంబేద్కర్ యువజన సంఘం, బుద్ధా చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి చెస్ పోటీలు ఘనంగా నిర్వహించారు.అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లండం చిన్న జంగయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆమనగల్ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ కోటేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి చెస్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో మేధో వికాసం, ఏకాగ్రత, నిర్ణయ సామర్థ్యాన్ని పెంపొందించడంలో చెస్ ఆట కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. యువత క్రీడలతో పాటు మేధో క్రీడలపైనా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంఘ సేవకుడు, 5వ వార్డు కౌన్సిలర్ పాపిశెట్టి రాము, జాతీయ చెస్ క్రీడాకారుడు, రిటైర్డ్ హెచ్ఎం గోపాల్ రెడ్డి, చెస్ కోచ్ మల్లేష్, మీసాల రమేష్, అంబేద్కర్ యువజన సంఘం ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ లండం యాదయ్య, ఉపాధ్యక్షుడు వస్పుల సురేష్, జాయింట్ సెక్రటరీ ఎం.డి. అఫ్సర్, ఎడవల్లి రమేష్, కోశాధికారి లండం గిరి, సోషల్ మీడియా ఇన్‌చార్జి మద్దెల మల్లేష్, లండం శివ, వస్పుల శేఖర్, లండం మహేష్ తదితరులు పాల్గొన్నారు.పోటీల్లో ఆమనగల్లు పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

# తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం:

జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య త్యాగం, ధైర్యసాహసాలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.దొడ్డి కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెట్టిచాకిరీ, సామాజిక దోపిడీ, నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన దొడ్డి కొమురయ్య తెలంగాణ ప్రజల స్వాభిమానానికి ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.తెలంగాణ చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటానికి దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్థాయిగా నిలిచిపోతుందని, మహనీయుల ఆశయాలను భావితరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి తప్పిపోయిన బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు చేర్చిన గజ్వేల్--జగదేవ్‌పూర్ పోలీసులు

ప్రజ్ఞాపూర్ బస్‌స్టాండ్‌లో ఒంటరిగా కనిపించిన 11 ఏళ్ల బాలికకు పోలీసుల సకాల స్పందన



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 4: అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా తిరుగుతున్న 11 ఏళ్ల బాలికను గుర్తించిన గజ్వేల్ పోలీసులు అప్రమత్తంగా స్పందించి, జగదేవ్‌పూర్ పోలీసుల సహకారంతో ఆమెను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు.వివరాల్లోకి వెళితే.. శుక్రవారం అర్ధరాత్రి గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ప్రజ్ఞాపూర్ బస్‌స్టాండ్ వద్ద ఒక బాలిక ఒంటరిగా తిరుగుతూ కనిపించింది. వెంటనే ఆమె వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీయగా, తాను చదువుతున్న పాఠశాల నచ్చక ఎవరికీ చెప్పకుండా బయటకు వచ్చానని బాలిక తెలిపింది.రాత్రి సమయం కావడంతో బాలిక భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చిన ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఆమె స్వగ్రామం జగదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉండటంతో వెంటనే జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డికి సమాచారం అందించారు. అనంతరం ఎస్ఐ కృష్ణారెడ్డి బాలిక వివరాలను సేకరించి, ఆమె తల్లిదండ్రులను సంప్రదించి పోలీస్‌స్టేషన్‌కు రప్పించారు.అన్ని వివరాలు ధృవీకరించిన అనంతరం బాలికను సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. సమయస్ఫూర్తితో స్పందించి బాలికను క్షేమంగా కుటుంబ సభ్యులకు చేర్చిన గజ్వేల్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జగదేవ్‌పూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, పోలీసు సిబ్బంది సేవలను స్థానికులు అభినందించారు.

## నూతన అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీని పటిష్టం చేయాలి మంత్రి శ్రీహరి



నారాయణపేట జూలై 4:మక్తల్ నియోజకవర్గంలోని నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ మండల అధ్యక్షులు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి సూచించారు.నూతనంగా ఎన్నిక అయిన మండల పార్టీ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ అధిష్ఠానం మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడానికి మీరు కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తూ, పార్టీని మరింత పటిష్ఠం చేసే దిశగా మీ నాయకత్వం ఆదర్శంగా నిలవాలనిఅన్నారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ, పార్టీ కార్యకర్తలందరినీ కలుపుకుని ముందుకు సాగాలని, కాంగ్రెస్ పార్టీ విజయయాత్రలో మీ పాత్ర కీలకంగా ఉండాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శివరాం రెడ్డి



నారాయణపేట జూలై 4:మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మండల పరిధిలోని అడవి సత్యారం గ్రామ మాజీ సర్పంచ్ శివరామిరెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర పార్టీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య , క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి : షీ టీమ్ పోలీసులు




నారాయణపేట జూలై 4:విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలనీ షి టీం పోలీసులు తెలిపారు.శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నారాయణపేట మండలంజాజాపూర్ గ్రామంలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మహిళల భద్రత, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాల నివారణపై సూచనలు చేశారు.మహిళలు, బాలికల భద్రతతో పాటు విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో జిల్లా షీ టీమ్ పోలీసులు జాజాపూర్ గ్రామంలోని విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నప్ప లు మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలు, చట్టాలు, భద్రతా అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాలికలు ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని తెలిపారు.మహిళలు, బాలికల రక్షణ కోసం తెలంగాణ పోలీసు శాఖ ఏర్పాటు చేసిన షీ టీమ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈవ్‌టీజింగ్, వేధింపులు, సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాలు, నకిలీ సోషల్ మీడియా ఖాతాల ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల నేపథ్యంలో అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించకూడదని వివరించారు. ఏదైనా సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు కాల్ చేయడం లేదా సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు.అలాగే మాదకద్రవ్యాలు, గంజాయి, మద్యం వంటి వ్యసనాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం ప్రాణాలను కాపాడుతుందని చెప్పారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సేవల కోసం డయల్ 100/112, మహిళల భద్రత కోసం షీ టీమ్, సైబర్ మోసాల కోసం 1930 హెల్ప్‌లైన్ సేవలను వినియోగించాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు జ్యోతి, కవిత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ నెల 10 న నిరుద్యోగులకు అవగాహన శిభిరం



నారాయణపేట జూలై 4:సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనుకునే నిరుద్యోగ యువతకు తెలంగాణ పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 10న నారాయణపేట ఎస్ ఆర్ గార్డెన్ లో అవగాహన శిభిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ రామలింగేశ్వర గౌడ్ తెలిపారు.యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొనవచ్చునని వ్యాపారం ప్రారంభించే విధానంపై నిపుణుల మార్గదర్శకత్వం. చేస్తారనివన్నారు.ప్రభుత్వ రుణాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయంపైఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముందస్తు నమోదు చేసుకుని అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# జూనియర్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలి పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్




నారాయణపేట జూలై 4: నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పడగొట్టి నూతనంగా నిర్మించాలని పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్లో ఏవో అనిల్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థలు ప్రారంభమై నెల గడుస్తూ ఉన్న ఇప్పటికీ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో కనీసం టాయిలెట్స్ కూడా లేని పరిస్థితి ఉంది. విద్యార్థులు టాయిలెట్స్ కోసం పోవాలంటే బస్టాండ్ దగ్గరకి పరిగెత్తే పరిస్థితి ఉందన్ని.అంతేకాకుండ ఆ కాలేజ్ బెంచులు, ఫ్యాన్సు సౌకర్యం కూడా లేదు అలాగే వర్షాకాలం వచ్చినప్పుడు అది పూర్తిగా అక్కడక్కడా పెచ్చులు ఊడిపడి వర్షపు చినుకులు క్లాస్ రూంలో కురిసే పరిస్థితికి చేరుకుందనీ. దీనిపైన అనేకసార్లు ఇంతకుముందు ఉన్న కలెక్టర్లకు సూచన చేసిన కూడా పట్టించుకోవడం లేదనీ అన్నారు. ఈ విషయన్ని స్థానిక ఎమ్మెల్యే అయినా పర్ణిక రెడ్డి గారి దృష్టికి తీసుకొచ్చిన కారణాలు చెప్పగలిగింది తప్ప ఆ సమస్యను పరిష్కారం చేయలేదనీ. అందువలన ఆ కాలేజీ పూర్తిగా అధ్వానంగా మారింది. దీని కారణంగా విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరడానికి భయపడే స్థితికి చేరిందనీఅన్నారు.అంతేకాకుండా ఆ కాలేజీలో కనీస వసతులను ఏర్పాటు చేసే విషయంలో అధికారులు విఫలమయ్యారన్ని దాన్ని పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. కాబట్టి వెంటనే ఆ కళాశాల భవనాన్ని పడగొట్టి నూతనంగా కట్టించాలని అన్నారు.ఒకవేళ లేని పక్షం ౹ాణాఖ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ముట్టడికి కూడా వెనకాడబోమని హెచ్ హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలోపి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి మహేష్,జిల్లా నాయకులు పరశురామ్, నాయకులు విగ్నేష్, గౌతమి, ప్రవీణ, నవ్య, జగన్, తో పాటు దాస్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కరించాలి తపస్ డిమాండ్




నారాయణపేట జూలై 4: ఉపాధ్యాయులకు వెంటనే 51 శాతం పి ఆర్ సి,6 డి ఎ లు,పెండింగ్ బిల్లులు చెల్లించాలని తపస్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం కృష్ణ శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమ స్యల పరిష్కారం కోసం తహసీల్దార్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ 51శాతం పి ఆర్ సి, 6 డి ఎ లను విడుదల చేయాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని, టీచింగ్, నాన్-టీచింగ్ ఖాళీల భర్తీ చేయాలని, పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని,సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయాలని,ఎస్ ఎస్ ఎ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఎం టి ఎస్ వ్యవస్థ అమలు చేయాలని, ఇతరఉపాధ్యాయ-ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్, జిల్లా సహకార్య దర్శి సత్యం రెడ్డి తపస్ కృష్ణ మండల అధ్యక్షుడు రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మోహన్ గౌరవ అధ్యక్షుడు నర్మదా మరియు సంఘ నాయకులతో పాటు పలువురు సంఘ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో మాజీ సీఎం. కొణిజెటి రోశయ్య జయంతి వేడుకలు ఘనంగా

రోశయ్య సేవలు చిరస్మరణీయం - నేటి తరానికి ఆదర్శం

సింగరేణి మండల ఎంపీడీఓ. పద్మ , ఎంపీవో. మల్లెల రవీంద్ర ప్రసాద్



సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ )ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 4 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పరిపాలనా దక్షుడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఖమ్మం జిల్లా సింగరేణి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఘనంగా నివాళులర్పించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించిన అధికారులు,సిబ్బంది ఆయన విశిష్ట సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎంపీడీవో.పద్మ ఎంపీఓ మల్లెల. రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,ఆర్థిక క్రమశిక్షణ,పారదర్శక పరిపాలనకు కొణిజేటి రోశయ్య విశేష ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం పనిచేసిన ఆయన రాజకీయ జీవితం నిజాయితీ,నిబద్ధత,విలువలతో కూడిన ఆదర్శప్రాయమైనదని కొనియాడారు.రాష్ట్ర అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని,నేటి ప్రజాప్రతినిధులు,యువత ఆయన సేవలను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ కోటేశ్వరరావు,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది,కంప్యూటర్ ఆపరేటర్లు,ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొని రోశయ్య చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు.సింగరేణి సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ )మాజీ సీ ఎం. రోశయ్య కు ఘన నివాళి సింగరేణి గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ మేదరి వీరప్రతాప్ (టోనీ ) స్వర్గీయ , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య కు పాలకవర్గం, పంచాయతీ సిబ్బంది సమక్షంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నీవాళ్లు అర్పించినారు. ఈ సందర్భంగా సర్పంచ్ టోనీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, ఆర్థిక క్రమశిక్షణ, పరదర్శక పరిపాలనకు ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శ ప్రాయం. ప్రజల కోసం నిజాయితీగా, నిబద్ధతతో జీవితాంతం సేవా చేసిన మహానేత గా ఆయన చిరస్థాయిగా నిలిచిపోతారు. అయన ఆశయాలు, విలువలు ప్రతీ ప్రజా ప్రతినిధికి స్ఫూర్తిగా నిలవాలని ఆఖంక్షించినారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి నెహ్రు , పాలకవర్గం సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి: సీఎస్ సంజయ్ జాజు

వ్యవసాయం నుంచి ఆరోగ్యం వరకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

ఖమ్మం జిల్లాలో తాగునీటి సమస్య లేదు.. వరదలకు పూర్తి సన్నద్ధం - జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

వానాకాలం పరిస్థితులు, ప్రజారోగ్యం, వరదల పై జిల్లా యంత్రాంగం అప్రమత్తం ఉండాలి

సీజన్ లు వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి


ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పలు అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా



ఖమ్మం, జూలై - 04 :లోకల్ గైడ్ :పంట మార్పిడి విధానాలు, ఆయిల్ పామ్ పంటల సాగు విస్తీర్ణం పెంచేలా రైతులను అధికారులు ప్రోత్సహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాదులోని రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వానాకాల పరిస్థితులు, తాగునీటి సరఫరా, వ్యవసాయ అవసరాలు, ఎరువులు-విత్తనాల లభ్యత, ప్రజారోగ్యం, వరదల సన్నద్ధత, విద్యా శాఖ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో 2026 - 27 సంవత్సరానికి 85 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించామన్నారు. దీనికి అనుగుణంగా జిల్లాలలో అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పంట మార్పిడి విధానాలను అవలంబించాలన్నారు. కూరగాయల సాగు వైపు దృష్టి సారించాలని వివరించారు. సూక్ష్మ సేద్య పద్ధతులు రైతులు పాటించేలా వారిని ప్రోత్సహించాలని తెలిపారు. యూరియా, డిఏపి, ఇతర కాంప్లెక్స్ ఎరువులన్నీ రైతులకు సరిపడినన్ని అందించాలన్నారు. ఎరువులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్లు స్వయంగా ఈ అంశంపై పటిష్ట నిఘా ఉంచాలని వివరించారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను సమీక్షించారు. దేశంలోనే ఫార్మర్ రిజిస్ట్రీలో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం తో మొదటి స్థానంలో ఉందని అన్నారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ జిల్లాలోని పరిస్థితులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరించారు. జిల్లాలో ప్రస్తుతం తాగునీటి సమస్య లేదని, మున్నేరు, పాలేరు, వైరా ప్రధాన జలాశయాల నుంచి తాగునీటి అవసరాలకు తగినంత నీరు అందుబాటులో ఉందని తెలిపారు. సాగునీటి పరంగా కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. విత్తనాల విక్రయ కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని, అక్రమాలకు పాల్పడిన ఒకరిపై ఇప్పటికే కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని, యూరియా యాప్ ద్వారా ఎరువుల పంపిణీని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నామని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తున్నామని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతోందని తెలిపారు. జిల్లాలో డెంగ్యూ కేసులు తగ్గుముఖం పట్టాయని, ప్రధానంగా పట్టణాలు, పట్టణ శివారు ప్రాంతాల్లో మాత్రమే కొన్ని కేసులు నమోదవుతున్నాయని చెప్పారు.వరదల సన్నద్ధతపై ఇప్పటికే పలుమార్లు సమీక్ష సమావేశాలు నిర్వహించామని, అవసరమైతే వెంటనే స్పందించేందుకు ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందస్తుగా సిద్ధంగా ఉంచాలని కోరినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.విద్యాశాఖకు సంబంధించి ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల కోసం జిల్లాలో రెండు ప్రాంతాలను గుర్తించినట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ తెలిపారు.అనంతరం సంబంధిత జిల్లా అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులు పద్ధతులు మార్చుకొని స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే స్పందించి దానికి తగ్గట్టు పనులు చేయాలని అధికారులు తమ పరిధిలో ఉన్నవి తప్పనిసరిగా చేయాలని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే నా దృష్టికి తీసుకొని రావాలని అన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవనం, వైద్య ఆరోగ్య శాఖ, సంక్షేమ శాఖ, రెవెన్యూ, వివిధ శాఖల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ కె. హైమావతి

మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ -- జిల్లాలో న్యాయ సంబంధిత అంశాలపై చర్చ



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 4: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోర్టు కాంప్లెక్స్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుదర్శన్‌ను జిల్లా కలెక్టర్ కె. హైమావతి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్‌తో ఇదే తొలి సమావేశం కాగా, ఈ సందర్భంగా జిల్లాలో న్యాయ పరిపాలన, న్యాయ సంబంధిత అంశాలపై ఇరువురు కాసేపు చర్చించారు. జిల్లాలో ప్రజలకు సమర్థవంతమైన న్యాయ సేవలు అందేలా పరిపాలన--న్యాయవ్యవస్థల మధ్య సమన్వయంతో పనిచేయాల్సిన అవసరంపై కూడా అభిప్రాయాలు పంచుకున్నట్లు సమాచారం.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 04 : నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం వెంగల్ పాడ్, తిర్మన్ పల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శనివారం జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమం, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క శంకుస్థాపనలు చేశారు. రాంపూర్ తండా నుండి వెంగల్ పాడ్ తండా వరకు రూ.5.48 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న బీ.టీ రోడ్డు నిర్మాణానికి, అలాగే కే.కే తండా నుండి మెగ్యానాయక్ తండా వరకు రూ. 2.94 కోట్ల వ్యయంతో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం తిర్మన్ పల్లిలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అదనపు సదుపాయాల కల్పనలో భాగంగా నూతనంగా నిర్మించిన వసతి గృహ భవన సముదాయం, కిచెన్ డైనింగ్ హాల్ లను లాంఛనంగా ప్రారంభించారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి మంత్రితో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మారుమూల గిరిజన తండాలు, గ్రామాలలో అభివృద్ధి పనులలో పాల్గొనడం ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలిపారు. రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని గుర్తు చేశారు. పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా రూరల్ నియోజకవర్గంలో గిరిజన తండాలు, ట్రైబల్ వెల్ఫేర్ విద్యా సంస్థల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని తెలిపారు. కాగా, శనివారం ఏకధాటిగా వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా స్థానిక ప్రజలు, గిరిజనులు మంత్రికి ఘన స్వాగతం పలికి, ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినులతో కలిసి సంప్రదాయ గిరిజన నృత్యంలో మంత్రి పాల్గొన్నారు. అంతకుముందు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ భుజంగ రావు, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, తిర్మన్ పల్లి సర్పంచ్ చింతల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకు ఘన నివాళులు.

డివైఎఫ్ఐ -- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండలో వర్ధంతి కార్యక్రమం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దొడ్డి కొమురయ్య తొలి అమరుడని పేర్కొన్నారు. ఆయన అమరత్వం తెలంగాణ ప్రజల్లో పోరాట స్ఫూర్తిని రగిలించిందని, నాటి నైజాం పాలన, రజాకారులు, దొరల అణచివేతకు వ్యతిరేకంగా ప్రజలు ఆయుధాలు చేపట్టి పోరాడేందుకు దొడ్డి కొమురయ్య త్యాగం ప్రేరణగా నిలిచిందన్నారు.ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో వెట్టి చాకిరి, దోపిడీ, అణచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన దొడ్డి కొమురయ్య అతి చిన్న వయసులోనే అమరుడయ్యారని తెలిపారు. నాటి నైజాం పాలనలో దొరలు ప్రజలపై అమానుష హింసలు, అక్రమ పన్నులు విధిస్తూ, ప్రశ్నించిన వారిని హతమార్చేవారని గుర్తు చేశారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సుమారు 4 వేల మంది అమరులయ్యారని, లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిపెట్టే చారిత్రాత్మక మార్పులకు ఈ పోరాటం దోహదపడిందన్నారు.జనగామ జిల్లా కడివెండి గ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ రైతాంగ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేసిందన్నారు.దొడ్డి కొమురయ్య ఆశయాలు, పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థి, యువజన, ప్రజా సమస్యల పరిష్కారం కోసం డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు గుండాల నరేష్, మారుపాక కిరణ్,యం డి అదిల్, కార్లపూడి రాము,గోపి చందు,బాలరాజు,రోహిత్, ముకేశ్, సాయి,హరీష్,మాధవ్ యాదగిరి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి -- పాలడుగు ప్రభావతి

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల జూలై 7, 8, 9 తేదీలలో హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతున్నాయని ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు.ఈ శిక్షణ తరగతులు మహిళా ఉద్యమ నిర్మాణం, సమకాలీన సామాజిక--ఆర్థిక--రాజకీయ పరిస్థితులు, మహిళల సమస్యలపై పోరాటాలు, సంఘ నిర్మాణం, నాయకత్వ వికాసం వంటి అంశాలపై నిర్వహించబడనున్నాయని ఆమె పేర్కొన్నారు.జిల్లాలో మహిళా ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.కావున ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఆఫీస్ బేరర్స్ అందరూ ఎలాంటి మినహాయింపు లేకుండా తప్పనిసరిగా ఈ శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఆమె పిలుపునిచ్చారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటలకే కార్యక్రమ స్థలానికి చేరుకుని, మూడు రోజులపాటు జరిగే అన్ని సెషన్లలో క్రమశిక్షణతో పూర్తిస్థాయిలో పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, పూర్తి సమయాన్ని కేటాయించి, జయప్రదం చేయాలని పాలడుగు ప్రభావతి విజ్ఞప్తి చేశారు.

## దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో కూలీ భూమి పోరాటాలు నిర్వహిస్తాం.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో కూలీ భూమి పోరాటాలు నిర్వహిస్తామని లిసిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు .శనివారం సిపిఎం జిల్లా కార్యాలయంలో దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దున్నే వాడికి భూమి కావాలని ,వెట్టిచాకిరికి వ్యతిరేకంగా జరిగిన మహోత్తరమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 1946 జూలై 4న కడవెండి గ్రామంలో భూస్వాముల తుపాకులకు బలైన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. ఆనాడు జమీందారులు, జాకీర్దారులు వెట్టి చాకిరి చేయించుకుంటూ పీడనలకు గురి చేస్తున్న కాలంలో భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శన పై భూస్వాములు కాల్పులు జరిపి దొడ్డి కొమరయ్యను హత్య చేశారని అన్నారు. వారి మరణం సాయుధ పోరాటానికి పురికొల్పిందని దొరలు భూస్వాములను పట్టణాలకు పారిపోయేలా చేసి 12 వేల ఎకరాల భూములు పంపిణీ చేసి 4వేల గ్రామాలను ప్రజారాజ్యాలుగా ప్రకటించిన చరిత్ర ఆ పోరాటానికి ఉందని అన్నారు. నాటి పోరాట స్ఫూర్తితో నేడు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు, విబి జిరాంజీ చట్టాన్ని రద్దుచేసి యధావిధిగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని గ్రామ, గ్రామాన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల కష్టార్జితములో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అమ్ముతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, పాలడుగు ప్రభావతి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య మల్లం మహేశ్, పెంజర్ల సైదులు కొండా అనురాధ, నలగొండ, తిప్పర్తి మండల కార్యదర్శిలు నలపరాజు సైదులు, మన్నెం బిక్షం, కత్తుల లింగస్వామి, సీపీఎం పట్టణ, మండల కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అవుట రవీందర్, లకపాక రాజు, బాణాల పరిపూర్ణాచారి, జిల్లా అంజయ్య, గుండాల నరేష్, కొండ వెంకన్న, బొల్లు రవీందర్, ఉప్పల గోపాల్, ఉడుగుండ్ల రామకృష్ణ శివ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం సాగు, ప్రజారోగ్య పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు




వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి. రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్ ): రాష్ట్రంలో వానాకాలం-2026 వ్యవసాయ సాగును విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు ముందస్తు కార్యాచరణతో సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి అయన ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల వైవిధ్యీకరణ, రైతు రిజిస్ట్రీ, తాగునీరు, సాగునీరు, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాల్లో సాగు లక్ష్యం నిర్దేశించగా, రైతులకు అవసరమైన 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇప్పటికే 510.93 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం చేసుకుని 68 మందిని అరెస్టు చేసి 34 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందుగానే నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని, రైతు రిజిస్ట్రీలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వరితో పాటు పప్పుధాన్యాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగు, ఆయిల్ పామ్ విస్తరణ, ఉద్యాన పంటలు, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలును వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని, కంట్రోల్ రూమ్‌లు, ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" నిర్వహిస్తూ దోమల నివారణ, లార్వా నిర్మూలన, ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, వసతి గృహాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని, గర్భిణుల ఆరోగ్య సంరక్షణ, ఆసుపత్రుల్లో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను నాణ్యతతో అమలు చేయాలని, పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఫేషియల్ రికగ్నిషన్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వ్యర్థాలను తగ్గించాలని, డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు జిల్లాలో ప్రబలకుండా తగిన జాగ్రత్తలు చేపట్టాలని సంబంధిత జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలో డెంగ్యూ, మలేరియా, ఇతర సీజనల్ వ్యాధుల నియంత్రణలో వైద్య ఆరోగ్య శాఖ, స్థానిక సంస్థలు, గ్రామస్థాయి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలోనే అనుమానిత కేసులను గుర్తించి సకాలంలో చికిత్స అందించాలని, ప్రతి వారం సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు.విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఆహార తయారీ నుంచి వడ్డింపు వరకు నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ఉత్తమ విధానాలను అన్ని పాఠశాలల్లో అమలు చేసేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలని, సరఫరా సంస్థలతో ప్రతి నెల సమీక్షలు నిర్వహించాలని సూచించారు. విద్యార్థుల ప్రవేశాలను ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.వ్యవసాయ శాఖ అధికారులు రైతు భరోసా, ఎరువుల లభ్యత, సాగు సీజన్‌కు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతు రిజిస్ట్రీలో అర్హులైన ప్రతి రైతు నమోదు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని, ఎరువుల నిల్వలు, యూరియా అక్రమ రవాణాపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని శాఖలు జూలై 15, జూలై 30 లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకొని, ప్రతి వారం శాఖల వారీగా పురోగతిని సమీక్షిస్తూ లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్యామల, ఉద్యానవన శాఖ అధికారి సురేశ్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి వెంక్య నాయక్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయ పవిత్రతను దెబ్బతీసిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు

## బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్ర ఆగ్రహం.



ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి,జూలై 04(లోకల్ గైడ్ న్యూస్):లక్షలాదిమంది భక్తుల విశ్వాసాలను దెబ్బతీస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్.ఓరుగల్లు ప్రజల ఆరాధ్య దైవం, నిత్యం దేశ, విదేశాల నుండి వచ్చే వేలాది భక్తుల రాకపోకలతో కిటకిటలాడే భద్రకాళీ దేవస్థానం వద్ద రాజకీయాలు చేయడం తగదు అన్నారు. ఆలయాన్ని పసుపు నీళ్లతో శుద్ధి (సంప్రోక్షణ) చేసిన బీజేపీ శ్రేణులు.ప్రభుత్వఏభూములు అమ్ముకుని, ఆలయాల్లో తడిబట్టలతో డ్రామాలాడుతున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల తీరు సిగ్గుచేటు అన్నారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఉన్న ఇలాకాలోనే దేవాలయాలు అపవిత్రం అవడం బాధాకరం, సిగ్గుచేటు.గత పది సంవత్సరాలు పాలించిన బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల వల్ల వరంగల్‌కు ఒరిగింది ఏమీ లేదు అన్నారు.కుడా పరిధిలోని విలువైన ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ఇరు పార్టీల నాయకులు అక్రమ సంపాదన కూడబెట్టుకుంటున్నారు.భారతదేశంలోనే చరిత్ర ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం, ఓరుగల్లు నగర ప్రజల ఆరాధ్య దైవం భద్రకాళి అమ్మవారి దేవాలయాన్ని రాజకీయ స్వార్థం కోసం కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు వాడుకోవడం అత్యంత హేయమైన చర్య అని వరంగల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు గంట రవి కుమార్ అన్నారు. తమ రాజకీయ ఉనికి కోసం, ఆరోపణల నుంచి తప్పించుకోవడం కోసం ఆలయ నియమాలను తుంగలో తొక్కి, భక్తులకు తీవ్ర ఇబ్బంది కలిగించిన కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల వైఖరిని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తీవ్రంగా ఖండించారు.మాజీ 'కూడా' చైర్మన్ మర్రి యాదవ రెడ్డి, ప్రస్తుత 'కూడా' చైర్మన్ ఇనగాల వెంకట్రామ రెడ్డి ఇద్దరూ కలిసి తడిబట్టలతో అమ్మవారి ఆలయంలోకి ప్రవేశించి ప్రమాణాలు చేయడం శాస్త్ర విరుద్ధం. వీరి స్వార్థ రాజకీయం వల్ల అమ్మవారి ఆలయం మైలపడింది అన్నారు.రాజకీయ నాయకుల అపవిత్ర చర్యల వల్ల, హంగామా వల్ల మైలపడిన భద్రకాళి ఆలయ పరిసరాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు పసుపు నీళ్లతో, గంగా, గోదావరి శుద్ధ జలాలతో కడిగి పవిత్రం చేశారు. అమ్మవారి ఆలయ గౌరవాన్ని, సనాతన సంప్రదాయాలను కాపాడటం కోసమే ఈ శుద్ధి కార్యక్రమం చేపట్టామని బీజేపీ స్పష్టం చేసిందని తెలిపారు.నిత్యం వేలాది మంది భక్తులు దర్శనం చేసుకునే పవిత్ర క్షేత్రంలో, రెండు పార్టీలకు చెందిన ఈ ఇద్దరు నేతలు తమ అనుచరులతో వచ్చి హంగామా సృష్టించారు. దీనివల్ల సామాన్య భక్తులు గంటల తరబడి దర్శనాలు దొరకక, తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలియజేశారు.అవినీతి ఆరోపణలు ఉంటే విచారణ సంస్థల ముందు లేదా ప్రజాక్షేత్రంలో తేల్చుకోవాలి. అంతేకాని, పవిత్రమైన దేవాలయాన్ని రాజకీయ పంచాయితీలకు వేదికగా మార్చడం సిగ్గుచేటు అన్నారు.ఆలయ నిబంధనలకు విరుద్ధంగా తడిబట్టలతో గర్భాలయ పరిసరాల్లో ఇలాంటి చర్యలకు పాల్పడుతుంటే దేవస్థానం ఈవో, అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు..? అధికార పక్ష ఒత్తిళ్లకు లొంగి ఆలయ పవిత్రతను కాపాడటంలో వారు విఫలమయ్యారని తెలిపారు.ఆలయ పవిత్రతను భ్రష్టు పట్టించినందుకు కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు భక్తులకు, హిందూ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఏ దేవాలయం వద్ద అయినా గేటు బయట రాజకీయాలు చేయాలి, గేటు లోపల అందులో వేలాదిమంది భక్తుల విశ్వాసాన్ని చొరగొనే గర్భగుడి వద్ద ఆలయ పరిసరాలలోపల రాజకీయాలు చేయడం తగదు అన్నారు. ఇలాంటి రాజకీయాలకు వేదికగా దేవస్థానాలను చేసుకోవడం సిగ్గుచేటు అన్నారు .తక్షణమే కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలు భద్రకాళి అమ్మవారి భక్తులకు క్షమాపణలు చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. వరంగల్ నగరంలో శాంతి భద్రతలను పరిరక్షించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. పోలీసు వ్యవస్థకు ముందస్తు సమాచారం ఉన్న చూసి చూడనట్లు వ్యవహరించడం తగదు అన్నారు. పవిత్రమైన పుణ్యక్షేత్రం భద్రకాళి దేవస్థానం వద్ద రాజకీయ నాయకులు చేస్తున్న హంగామాను చూసి కనీసం పట్టించుకోకుండా వ్యవహరించిన పోలీసులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఉన్న ఇలాకాలోనే దేవాలయాలు అపవిత్రం అవడం బాధాకరం, సిగ్గుచేటు . అమ్మవారి భక్తులకు క్షమాపణలు చెప్పకపోతే, భద్రకాళి మాత భక్తుల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు.

## రూ.20 కోట్ల విలువైన పార్కు స్థలం కాపాడిన హైడ్రా




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 4:-మేడ్చల్ మండలంలోని సాయిశ్రీ నిలయ లేఔట్‌లో పార్కు కోసం కేటాయించిన 1,970 చదరపు గజాల స్థలాన్ని హైడ్రా శనివారం ఆక్రమణల నుంచి విముక్తం చేసింది. సర్వే నంబర్లు 873, 882లో 2000 సంవత్సరంలో రూపొందించిన లేఔట్‌లో ప్లాట్ నంబర్లు 111 నుంచి 116 వరకు పార్కుగా కేటాయించిన స్థలంలో సుమారు 400 చదరపు గజాలను కొందరు ఆక్రమించి ప్లాట్లుగా విభజించి ప్రీకాస్ట్ కాంక్రీట్ బ్లాకులతో ప్రహరీ నిర్మించారు. దీనిపై సాయిశ్రీ నిలయ రెసిడెన్సీ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు హైడ్రా అధికారులు సంబంధిత శాఖలతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి ఆక్రమణలను నిర్ధారించారు. అనంతరం ప్రహరీలను తొలగించి పార్కు హద్దులను గుర్తించారు. స్థలం చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, ఇది పార్కు స్థలమని తెలిపే బోర్డులను ఏర్పాటు చేశారు. కాపాడిన ఈ పార్కు స్థలం విలువ సుమారు రూ.20 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.హైడ్రా వేగంగా స్పందించి పార్కు స్థలాన్ని పరిరక్షించడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. లేఔట్ రికార్డులు, సేల్ డీడ్‌ల ఆధారంగా హద్దులను నిర్ధారించి చర్యలు తీసుకోవడాన్ని వారు అభినందించారు. పార్కులపై ఆక్రమణలను అడ్డుకోవడంతో కాలనీవాసులకు భవిష్యత్తులో విశ్రాంతి, పచ్చదనం అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు.

## జూలై 18న సిద్దిపేటలో స్పెషల్ లోక్ అదాలత్




లోకల్ గైడ్ సిద్ధిపేట, జూలై 4:తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల జూలై 18న జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ విజయవంత నిర్వహణపై జిల్లా కోర్టు భవనంలో న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ శ్రీ జి. సుదర్శన్ మాట్లాడుతూ, సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 1,324 చెక్ బౌన్స్ (ఎన్.ఐ. యాక్ట్) కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో వీలైనంత ఎక్కువ కేసులను పరిష్కరించి, సంబంధిత పక్షాలకు త్వరితగతిన న్యాయం అందేలా న్యాయవాదులు కృషి చేయాలని సూచించారు.అలాగే, సిద్దిపేట జిల్లాలోని అన్ని న్యాయస్థానాల్లో జూలై 18న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవాధికార సంస్థ వెల్లడించింది. చెక్ బౌన్స్ కేసులు పెండింగ్‌లో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పరస్పర రాజీ ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశంలో అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎ. కుమారస్వామి, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. తరణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రమేష్ బాబు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా నూర్ బాషా సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా జన్మదిన వేడుకలు



లోకల్ గైడ్ : అశ్వారావుపేట తెలంగాణ రాష్ట్ర నూర్ బాషా/దూదేకుల ముస్లిం మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు జనాబ్ షేక్ సయ్యద్ బాషా జన్మదిన వేడుకలను శనివారం అశ్వారావుపేటలో ఘనంగా నిర్వహించారు. సంఘం కార్యాలయం పక్కనే ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో నూర్ బాషా సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు షేక్ పకీర్ సారధ్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ?పాఠశాల విద్యార్థులు, సంఘం సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి షేక్ సయ్యద్ బాషాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ పకీర్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుల నాయకత్వంలో నూర్ బాషా/దూదేకుల మైనారిటీల సంక్షేమం కోసం సంఘం ఎంతో కృషి చేస్తోందని, ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల పిల్లలకు స్వీట్లు, పెన్నులు మరియు నోట్ బుక్స్‌లను పంపిణీ చేశారు.ఈ వేడుకల్లో సంఘం ప్రతినిధులు షేక్ సిలార్, షేక్ రంజాన్, షేక్ ఇమ్రాన్, షేక్ బుకార్ వలి, రాష్ట్ర అధ్యక్షుల స్నేహితుడు నజీర్ మరియు ఇతర ముఖ్య సభ్యులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినుల్లో నాయకత్వ నైపుణ్యాలే లక్ష్యం

ప్రభుత్వ ఎస్టీ బాలికల గురుకులంలో 'వాయిస్--4 గర్ల్స్' శిక్షణ విజయవంతం



లోకల్ గేట్ఆమనగల్లు, జూలై 4 : గిరిజన సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎస్టీ బాలికల గురుకుల పాఠశాల (గవర్నమెంట్ ఎస్ టి జి హెచ్) రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు లో నిర్వహించిన 'వాయిస్--4 గర్ల్స్' పది రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది.జూన్ 24 నుంచి జూలై 4 వరకు నిర్వహించిన ఈ శిక్షణలో సఖి పీర్ గ్రూప్ లీడర్లుగా ఎంపికైన విద్యార్థినులకు విద్య, ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలు, లింగ సమానత్వం, సామాజిక బాధ్యత వంటి కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.శిక్షణలో భాగంగా నిర్వహించిన గ్రూప్ చర్చలు, అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనల ద్వారా విద్యార్థినులు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తీకరించడంతో పాటు నాయకత్వ సామర్థ్యాలను పెంపొందించుకునే అవకాశం పొందారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు ఉత్సాహంగా స్పందించి శిక్షణ ద్వారా విలువైన అనుభవాలను సొంతం చేసుకున్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఇటువంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ దృక్పథం, సామాజిక బాధ్యతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో సమాజానికి ఆదర్శప్రాయమైన నాయకులుగా ఎదగడానికి ఈ శిక్షణ దోహదపడుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో వాయిస్--4 గర్ల్స్ బృందం సభ్యులు, ఉపాధ్యాయులు, వార్డెన్ ఎన్. గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ



నారాయణపేట జూలై 4:మాగనూర్ మండల కేంద్రంలో శనివారం మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూరు సర్పంచ్ దండు జనార్ధనమ్మ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ బాధితులకు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.పూజారి ప్రభు కు 60 వేలు,సాగరం దేవేంద్రప్ప కు17 వేల 5 వందల చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వాకిటి. శ్రీనివాస్, సర్పంచ్ తనయుడు దండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గౌడ్



నారాయణపేట జూలై 4:మక్తల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా శ్రీనివాస్ గౌడ్ నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర పార్టీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య , క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.

# ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సూర్య ప్రకాష్ రెడ్డి



నారాయణపేట జూలై 4: ఉట్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా సూర్య ప్రకాష్ రెడ్డి నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర పార్టీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధ్యక్షుడిగా తనను నియమించిన పార్టీ అధిష్టానానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య , క్రీడా శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరిలకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కృషి చేస్తానని తెలిపారు.ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అందరిని కలుపుకొని ముందుకు సాగుతానని పేర్కొన్నారు.



# కృష్ణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజప్పగౌడ్

నారాయణపేటజూలై 4:కృష్ణ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా చేగుంట విజప్ప గౌడ మాలిపటేల్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీని పటిష్టం చేస్తానని అన్నారు.తనను మండల పార్టీ అధ్యక్షుడు గా నియమించడానికి సహకరించిన మంత్రి శ్రీహరి కి కృతజ్ఞతలు తెలిపారు.

# టియువి నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ గా అలీ.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ ఉద్యమకారుల వేదిక లో బాగంగా రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ ఆదేశానుసారం తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఎన్నో ఉద్యమల్లో పాల్గొన్న బెల్లంపల్లి పట్టణానికి చెందిన ఎండి అలి ని బెల్లంపల్లి నియోజకవర్గ ఉపాఅధ్యక్షులుగా నియమించారు.ఈ మేరకు శనివారం ఆయనకు తెలంగాణ ఉద్యమకారుల వేదిక ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాసాడి శ్రీరాములు,మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గోగర్ల రాజేశం లు నియామకపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తన మీద నమ్మకంతో పదవి ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు,జిల్లా అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలియజేసారు.ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నిజమైన ఉద్యమకారులకు అమలు చేసేంత వరకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు.

# మల్లాపూర్‌లో 100 పడకల ఆస్పత్రి పనుల పరిశీలన

## నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్, జూలై 4: మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ ఆస్పత్రి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పరిశీలించారు. నిర్మాణ పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించి, పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆస్పత్రి అందుబాటులోకి వస్తే మల్లాపూర్, నాచారం, కాప్రా, హబ్సిగూడ, చర్లపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందనున్నాయని తెలిపారు. చికిత్స కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు అత్యవసర వైద్య సేవలు కూడా స్థానికంగానే లభించే అవకాశం ఏర్పడుతుందన్నారు.ప్రజారోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ఆధునిక సౌకర్యాలతో ఆస్పత్రిని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేసి వీలైనంత త్వరగా సేవలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరిశీలనలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ,అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## ముందస్తు వ్యాధి నిర్ధారణతో ప్రాణాలను కాపాడుకోవచ్చు

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ భీమారంలో టీబీ--ఎన్‌సీడీ స్క్రీనింగ్ శిబిరాన్ని సందర్శించిన కలెక్టర్,ఆరోగ్యపరంగా అధిక ప్రమాదం (హైరిస్క్) ఉన్న వర్గాల కోసం వైద్య ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న క్షయవ్యాధి (టీబీ), అసంక్రమిత వ్యాధుల (ఎన్ సి డి) స్క్రీనింగ్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ పిలుపునిచ్చారు.శనివారం హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భీమారం పాత గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన టీబీ, ఎన్‌సీడీ స్క్రీనింగ్ శిబిరాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లు, పరీక్షల నిర్వహణను పరిశీలించారు.ఈ సందర్భంగా ఇన్‌చార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మదన్ మోహన్ రావు శిబిరం నిర్వహణ, అందిస్తున్న సేవలపై కలెక్టర్‌కు వివరించారు. 30 సంవత్సరాలు పైబడిన వారికి రక్తపోటు, మధుమేహం, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌లకు సంబంధించిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా 60 సంవత్సరాలు పైబడిన వారు, మధుమేహ వ్యాధిగ్రస్తులు, గతంలో టీబీ చికిత్స పొందిన వారు, వారి కుటుంబ సభ్యులు, పోషకాహార లోపంతో బాధపడుతున్న వారు, ధూమపానం చేసే వారు, రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్న వారికి మొబైల్ డిజిటల్ ఎక్స్‌రే ద్వారా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. క్షయవ్యాధిని ముందుగానే గుర్తించి సకాలంలో చికిత్స ప్రారంభించడం, పోషకాహారం తీసుకోవడం ద్వారా పూర్తిగా నయం చేసుకోవచ్చని తెలిపారు.శిబిరానికి వచ్చిన ప్రజలతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. స్క్రీనింగ్ పరీక్షల నిర్వహణ, మొబైల్ ఎక్స్‌రే సేవలు, నిక్షయ్ పోర్టల్, ఎన్‌సీడీ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు ప్రక్రియను పరిశీలించారు. టీబీ చికిత్స పొందుతున్న లబ్ధిదారులకు పోషకాహార కిట్లను కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టీబీ ముక్త్ భారత్ అభియాన్ లక్ష్యం దేశంలో క్షయవ్యాధి నిర్మూలనేనని తెలిపారు. టీబీ లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వం అత్యాధునిక, ఖరీదైన చికిత్సను పూర్తిగా ఉచితంగా అందిస్తోందని చెప్పారు.టీబీ రోగులకు చికిత్స కాలంలో నిక్షయ్ పోషణ్ యోజన ద్వారా ప్రతి నెల రూ.1,000 చొప్పున నేరుగా వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపారు. క్షయవ్యాధిపై ఎలాంటి అపోహలకు లోనుకాకుండా రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.టీబీ నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్, ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డాక్టర్ మదన్ మోహన్ రావు, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రదీప్ రెడ్డి, హసన్‌పర్తి తహసీల్దార్ కిరణ్ కుమార్, వైద్యాధికారులు డాక్టర్ భరత్, డాక్టర్ మానస, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, టీబీ యూనిట్ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పంట మార్పిడి, ఆయిల్ పామ్ సాగు విస్తరించాలి

# కాలానుగుణ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 04(లోకల్ గైడ్ న్యూస్):హనుమకొండ,పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తూ పంట మార్పిడి విధానాలను ప్రోత్సహించాలని, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు రైతులను చైతన్యపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా అధికారులను ఆదేశించారు.శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వ్యవసాయం, ఎరువుల లభ్యత, ఫార్మర్ రిజిస్ట్రీ, కాలానుగుణ వ్యాధుల నివారణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న, అదనపు కలెక్టర్ రవి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ 2026--27 సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 85 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. లక్ష్య సాధనకు జిల్లాల వారీగా కార్యాచరణ రూపొందించి రైతులను ప్రోత్సహించాలని సూచించారు. పంట మార్పిడి విధానాలను విస్తృతంగా అమలు చేయడంతో పాటు కూరగాయల సాగును ప్రోత్సహించాలని, సూక్ష్మ సేద్య పద్ధతుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.వ్యవసాయానికి అవసరమైన యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు రైతులకు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ఎరువుల అక్రమ రవాణా, పక్కదారి పట్టించడం వంటి చర్యలను కఠినంగా అరికట్టాలని, జిల్లా కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ నమోదును వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా ఫార్మర్ రిజిస్ట్రీ అమలులో తెలంగాణ రాష్ట్రం 71.45 శాతం నమోదుతో మొదటి స్థానంలో ఉందని పేర్కొంటూ,ఈ పురోగతిని కొనసాగించాలని అధికారులను కోరారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర కాలానుగుణ వ్యాధులు వ్యాపించకుండా వైద్య, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణ, దోమల నివారణ చర్యలు, తాగునీటి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, పౌర సరఫరాలు, పశు సంవర్ధక, పంచాయతీ, మున్సిపల్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో హరీష్ రావు వరుస కార్యక్రమాలు..

## అభివృద్ధి, ఐక్యత, ఆధ్యాత్మికతపై ప్రత్యేక సందేశం



లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 4: మాజీ మంత్రి, ఎమ్మెల్యే టీ.హరీష్ రావ్ శనివారం సిద్దిపేటలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆత్మీయ సమ్మేళనం, ఫ్రెండ్స్ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ సమావేశం, అనంతరం సిద్దిపేట అర్బన్ మండలంలోని ఎన్సాన్‌పల్లి గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ ద్వార గడప పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ రంగం తీవ్రంగా దెబ్బతిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో సిద్దిపేటలో అభివృద్ధితో భూముల విలువ పెరిగిందని, మళ్లీ తమ ప్రభుత్వం వస్తే అభివృద్ధికి వంద కిలోమీటర్ల వేగంతో ఊపు తీసుకొస్తామని అన్నారు.ఫ్రెండ్స్ టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనంలో మెకానిక్‌ల ఐక్యతను అభినందించిన ఆయన, రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ప్రతిరోజూ వాకింగ్ చేయాలని, మద్యానికి దూరంగా ఉండాలని సూచించారు. సభ్యులకు ఉచిత బీమా సౌకర్యం కల్పించేందుకు సహకరిస్తామని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఎన్సాన్‌పల్లి గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో నిర్వహించిన ద్వార గడప పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనం అందించగా, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# తొలిముద్ద తో చిన్నారుల ఆరోగ్యానికి సరికొత్త బాట!

## అశ్వారావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఘనంగా ప్రారంభమైన సరికొత్త పోషకాహార పథకం

## నెలలో 30 రోజులూ పిల్లలకు అల్పాహారంగా కిచిడీ, ఉప్మా మిశ్రమాలు



లోకల్ గైడ్ : ?అశ్వారావుపేటచిన్నారుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలిముద్ద ఆరోగ్యానికి బాట కార్యక్రమం మండలంలో లాంఛనంగా ప్రారంభమైంది. ఐసీడీఎస్ అశ్వారావుపేట ప్రాజెక్ట్ పరిధిలోని చిన్నంశెట్టి బజార్ అంగన్‌వాడీ కేంద్రంలో 3 నుండి 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఆరోగ్య లక్ష్మి పథకంలో భాగంగా శుక్రవారం ఈ అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని వైభవంగా ప్రారంభించారు. ?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐసీడీఎస్ సీడీపీఓ ముత్తమ్మ, నాలుగవ వార్డు కౌన్సిలర్ కట్ట సింధుజ, హాజరై, చిన్నారులకు అల్పాహారాన్ని తినిపించి పథకాన్ని ప్రారంభించారు. ?ఈ సందర్భంగా సీడీపీఓ ముత్తమ్మ మాట్లాడుతూ చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుందన్నారు. నెలలోని 30 రోజులూ ఈ అల్పాహారాన్ని నిరంతరాయంగా అందిస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా 15 రోజులు కిచిడీ మిశ్రమం, మరో 15 రోజులు ఉప్మా మిశ్రమాన్ని ప్రతిరోజు ఉదయం 9:30 గంటల లోపు అంగన్‌వాడీ కేంద్రాల్లోని 3 నుండి 6 సంవత్సరాల పిల్లలందరికీ తప్పనిసరిగా అందించాలని అంగన్‌వాడీ టీచర్లను ఆదేశించారు. తల్లులు, లబ్ధిదారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పిల్లలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ?ఈ అద్భుతమైన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జాఫియా, వరలక్ష్మి, పోషణ్ అభియాన్ ప్రతినిధి శ్రీకాంత్, స్థానిక తల్లులు, గ్రామస్తులు మరియు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కేంద్రానికి వచ్చిన చిన్నారులకు రుచికరమైన, వేడివేడి అల్పాహారాన్ని వడ్డించడంతో పిల్లలు ఎంతో ఉత్సాహంగా తిన్నారు.

# వానాకాలంపై అప్రమత్తం..

# రైతులు, ప్రజారోగ్యం, విద్యకు ప్రాధాన్యత:

# జిల్లా అధికారులకు సీఎస్ సంజయ్ జాజు ఆదేశాలు




లోకల్ గైడ్ సిద్దిపేట, జూలై 4: రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శనివారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వానాకాలం-2026 వ్యవసాయ సీజన్, త్రాగునీరు, సాగునీరు, ప్రజారోగ్యం, విద్య, వాతావరణ పరిస్థితులు, ఉద్యానవనం, ఆయిల్ పామ్ విస్తరణ, రైతు రిజిస్ట్రీ, సూక్ష్మ సాగునీరు, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీఎస్ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు, ఎరువుల అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతు రిజిస్ట్రీ నమోదు వేగవంతం చేయడంతో పాటు పంటల వైవిధ్యీకరణ, ఆయిల్ పామ్ సాగు, ఉద్యాన పంటలు, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు కంట్రోల్ రూమ్‌లు, ర్యాపిడ్ రెస్పాన్స్ బృందాలు సిద్ధంగా ఉంచాలని, గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యం, దోమల నివారణ, తాగునీటి నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాన్ని నాణ్యతతో అమలు చేయడంతో పాటు డిజిటల్ డ్యాష్‌బోర్డ్, ఫేషియల్ రికగ్నిషన్ ద్వారా పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు. జిల్లాలో రైతులకు ఎలాంటి కొరత లేకుండా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు రైతు రిజిస్ట్రీ నమోదు, ఆయిల్ పామ్ విస్తరణ, త్రాగునీటి సరఫరా, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలను ముమ్మరం చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశంలో వ్యవసాయ, ఉద్యానవన, విద్య, వైద్య ఆరోగ్య, మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 1969 లోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కావాలని ఉద్యమం

## కీలకంగా పోరాడిన యోధులకు గుర్తింపు ఇవ్వాలి

## .రాజేశ్వరరావు, మంద ఐలయ్య...వెల్లడి



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై 04(లోకల్ గైడ్ న్యూస్):1948-1956 వరకు ప్రత్యేక తెలంగాణ హక్కుల సాధనకై పోరాడిన వారి త్యాగాలను వృధా చేస్తు 1956 లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలని తుంగలో తొక్కిన పిదప 1968 నుండి మొదలు తెలంగాణ హక్కుల సాధనకై ప్రారంభించిన ఉద్యమము ప్రత్యేక తెలంగాణ ఉద్యమంగా రూపొందుకొని మొత్తం తెలంగాణ సమాజాన్ని కదిలించి 1971 లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 14 సీట్ల గాను 11 సీట్లన్నీ గెలుచుకొని టిపిఎస్( టి పి ఎస్)ఒక ప్రభలమైన శక్తిగా ఏర్పడి మళ్ళీ ఒకసారి మోసానికి గురైనది.ఈ మధ్య ఏర్పడిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ 1969- 1970 మధ్యకాలంలో ఉద్యమించిన వారిని ప్రత్యేకంగా సమావేశపరిచి వారి ఆవేదన అర్థం చేసుకోవాలనే ఒక లక్ష్యంతో త్వరలో ఒక తేదీని నిర్ణయించుకొని ముందుకు పోదాం అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తిప్పన సిద్దులు,ఐతీ. రాజేశ్వరరావు, మంద ఐలయ్య,టి. వీరన్న ఎన్. బిక్షపతి, తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో జరుగుతున్న రహదారులు, అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

అభివృద్ధి పనుల్లో శాఖల సమన్వయంతో ముందుకు సాగాలి

రహదారుల నిర్మాణంలో నాణ్యతతో పాటు గడువుకు ప్రాధాన్యం ఇవ్వాలి

జిల్లాలో సీఎం పర్యటన నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి

జిల్లాలో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, జూలై - 04 :లోకల్ గైడ్ :జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో చేపట్టిన రహదారులు, వంతెనలు, భవనాలు తదితర అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ మిటింగ్ హాల్ లో ఆర్‌డబీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రహదారులు, భవనాల నిర్మాణ పనులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా, నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు.సీఆర్ఎఫ్ నిధులతో చేపడుతున్న రహదారి నిర్మాణాల్లో ప్రజల ఆస్తులకు ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల అమలులో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.ఖమ్మం కేబుల్ బ్రిడ్జి ప్రాంతంలో కొనసాగుతున్న రహదారి పనులు, ముదిగొండ--వల్లభి ఫోర్‌లేన్ రహదారి నిర్మాణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నిర్ణీత మెజర్‌మెంట్ ప్రకారం చేపట్టాలని సూచించారు.బోనకల్--ఆలపాడు రహదారి నిర్మాణంలో సంబంధిత తహసీల్దార్‌కు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే పంపించి, అనుమతులు వచ్చిన వెంటనే పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ నెలలో ముఖ్యమంత్రి జిల్లాలో పర్యటించే అవకాశం ఉన్నందున సంబంధిత అన్ని అభివృద్ధి పనులు, ఏర్పాట్లను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేసేలా శాఖల మధ్య సమన్వయంతో కార్యాచరణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు.సమావేశంలో అధికారులు తమ పరిధిలోని పనుల పురోగతిని వివరించగా, పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించి అభివృద్ధి పనులను పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్‌డబీ ఎస్ఈ యుగంధర్, ఈఈ బషీర్, సీతారామయ్య, డిఈ భగవాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానానికి చర్లలో ఘన వేడుకలు

చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు -- కాంగ్రెస్ శ్రేణుల హర్షం





చర్ల : లోకల్ గైడ్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ జీవితంలో 20 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా చర్ల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు, టీపీసీసీ కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, జెడ్పీటీసీ సభ్యునిగా ప్రారంభమైన రేవంత్ రెడ్డి రాజకీయ ప్రస్థానం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గర్వకారణమని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ఆయన ఆదర్శ నాయకత్వాన్ని అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ప్రజాసేవా ప్రస్థానం మరిన్ని విజయాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలి

రోజువారీ లక్ష్యాలు తప్పనిసరిగా పూర్తి చేయాలి: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ ప్రసాద్ లాల్



లోకల్ గైడ్ సిద్ధిపేట, జూలై 4: సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీలను వేగవంతం చేసి, జిల్లాల వారీగా నిర్దేశించిన రోజువారీ లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ జీ.వి.శ్యాం ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు.శనివారం సిద్ధిపేట కలెక్టరేట్‌లో సీఎంఆర్ డెలివరీలు, గోదాముల్లో స్థల లభ్యత అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు లక్ష్యాల సాధనను ప్రత్యేక పర్యవేక్షణ అధికారుల ద్వారా నిరంతరం సమీక్షించాలని సూచించారు. ఎఫ్‌సీఐ అధికారులు స్టాక్ కేటాయింపులు, ఆన్‌లైన్ అనుమతులు, ఔ×చీ+ూ బుకింగ్‌లు, గోదాముల్లో స్థల లభ్యత వంటి అంశాల్లో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అధిక సామర్థ్యం కలిగిన రైస్ మిల్లులకు అదనపు స్టాక్‌లు కేటాయించి, సిద్ధిపేటకు సమీపంలోని ఎఫ్‌సీఐ గోదాములను వినియోగించడం ద్వారా రవాణా దూరాన్ని తగ్గించి సీఎంఆర్ డెలివరీలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. రైస్ మిల్లర్లు తగిన సంఖ్యలో హమాలీలు, రవాణా వాహనాలు ఏర్పాటు చేసి నిర్ణీత రోజువారీ లక్ష్యాలను పూర్తి చేయాలని పేర్కొన్నారు.సమీక్షలో జిల్లాలో సీఎంఆర్ డెలివరీల పురోగతిని పరిశీలించిన డైరెక్టర్, ఖరీఫ్ 2025--26 సీజన్‌కు 2,76,058 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 1,32,994 మెట్రిక్ టన్నులు (48.18 శాతం), రబీ 2025--26 సీజన్‌కు 1,57,052 మెట్రిక్ టన్నుల లక్ష్యానికి గాను 21,953 మెట్రిక్ టన్నులు (13.98 శాతం) డెలివరీ చేసినట్లు తెలిపారు. మిగిలిన సీఎంఆర్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు, ఎఫ్‌సీఐ, రైస్ మిల్లర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి తనుజ, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ గోపీకృష్ణతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్




నారాయణపేట జూలై 4:చదువుతోనే విద్యార్థులకు గుర్తింపు వస్తుందని నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అన్నారు.తెలంగాణా రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ,జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో "ర్యాగింగ్ నివారణ" అవగాహన కార్యక్రమం సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది సరదా కాదు. ర్యాగింగ్ వల్ల ఒక విద్యార్థి మానసికంగా కుంగిపోతాడనీ అన్నారు. దాంతోచదువు ఆగిపోతుందనీ ఎవరూ ర్యాగింగ్ చేయొద్దు, చేయించుకోవద్దనీ సూచించారు. ఒకవేళ మీకు ఎవరైనా ఇబ్బంది పెడితే భయపడకుండా వెంటనే కళాశాల యాజమాన్యానికి, తల్లిదండ్రులకు లేదా 100 నెంబర్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేయండనీ సూచించారు. మీరు బాగా చదివి తల్లిదండ్రులకు, కళాశాలకు, మంచి పేరు తీసుకురావాలనీ ఈ వయసు చాలా సున్నితమై నదనీ ఈ వయసులో చేసే చిన్న తప్పు కూడా మీ జీవితాన్ని మొత్తం మార్చేస్తుందన్నారు. అందుకే చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సాయి మనోజ్ మాట్లాడుతూ చట్టాలను గౌరవించాలని, విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, పోక్సో చట్టం, రాజ్యాంగంలోని హక్కుల పట్ల అవగాహన కలిపించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి అవినాష్ మాట్లాడుతూ సోషల్ మీడియా వ్యసనం వద్దని, సమయాన్ని చదువుకు కేటాయించాలని తెలిపారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ న్యాయ సహాయం కోసం టోల్ ఫ్రీ నెం. 15100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సుదర్శన్ రావు,కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్, దత్తాత్రేయ, క్రాంతి న్యాయవాదులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సాగుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 04 : రాష్ట్ర రైతాంగంఖరీఫ్ సీజన్ లో పంటల సాగు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో తోడ్పాటు అందించేలా అధికార యంత్రాంగం సన్నద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో వ్యవసాయం, విత్తనాలు, ఎరువులు, ప్రజారోగ్యం, పంటల మార్పిడి, ఫార్మర్ రిజిస్ట్రీ, త్రాగునీరు, ఇరిగేషన్, విద్య, వాతావరణ మార్పులు, ఉద్యానవనం, సూక్ష్మ సాగునీరు, ఆయిల్ పామ్ విస్తరణ, మధ్యాహ్న భోజన పథకం తదితర అంశాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, రాష్ట్రంలో వానాకాలం-2026 సీజన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు రైతులను సమన్వయం చేసుకుంటూ సన్నద్ధం కావాలని తెలిపారు. రాష్ట్రంలో 138.49 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యం నిర్దేశించడం జరిగిందని, రైతులకు అవసరమైన మేరకు 99.13 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని తెలిపారు. ఇప్పటికే 510.93 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకుని 68 మందిని అరెస్టు చేసి, 34 క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు . జూలై నెలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ ఉంచాలని, యూరియా అక్రమ రవాణా, అధిక ధరలకు విక్రయాలు, నిల్వలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని కూడా విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. రైతు రిజిస్ట్రీ కార్యక్రమంలో రాష్ట్రం దేశంలో ముందంజలో ఉందని, అర్హత కలిగిన ప్రతి రైతు నమోదు చేసుకునేలా ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తూ వరితో పాటు పప్పుధాన్యాలు, నూనె గింజలు, చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణ, ఉద్యాన పంటల అభివృద్ధి, సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టుల అమలులో జిల్లాల వారీగా పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి, జిల్లా, డివిజన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో జ్వరాలపై ప్రత్యేక నిఘా చేపట్టి, ప్రతిరోజూ నివేదికలు పంపాలని, ప్రతి శుక్రవారం "డ్రై డే" కార్యక్రమం నిర్వహిస్తూ దోమల నివారణ చర్యలు, లార్వా నిర్మూలన, ఫాగింగ్, నీరు నిల్వ ఉండే ప్రాంతాలలో శుభ్రత కార్యక్రమాలను ముమ్మరం చేయాలని తెలిపారు. పట్టణాలు, గ్రామాలు, పాఠశాలలు, వసతి గృహాలు, నిర్మాణ ప్రదేశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు చేపట్టాలని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే డెంగీ, చికన్‌గున్యా, మలేరియా కేసులు గణనీయంగా తగ్గినప్పటికీ, టైఫాయిడ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం పర్యవేక్షించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రులలో మందులు, పరీక్షా కిట్లు, రక్త నిల్వలు, అంబులెన్స్ సేవలు, అత్యవసర చికిత్స సౌకర్యాలు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజారోగ్య పరిరక్షణలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా, విద్య, ఐసీడీఎస్, గిరిజన సంక్షేమ, రెవెన్యూ శాఖలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. గ్రామాలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి నాణ్యత, పాఠశాలలు, వసతి గృహాల పరిశుభ్రత, ప్రజలలో అవగాహన కార్యక్రమాలను నిరంతరం చేపట్టాలని ఆదేశించారు. పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకం పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలలో నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించాలని, ఆహార తయారీ నుంచి పంపిణీ వరకు పరిశుభ్రత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు.విద్యార్థుల హాజరుకు అనుగుణంగా ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ఆధారంగా ఆహార అవసరాలను అంచనా వేసి వ్యర్థాలను నివారించాలని తెలిపారు. ఆహార నాణ్యత, పంపిణీ, పర్యవేక్షణ కోసం డిజిటల్ డ్యాష్‌బోర్డ్‌ను సమర్థంగా వినియోగించాలని, జిల్లా కలెక్టర్లు పథకం అమలును నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ వానాకాలంలో రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. నిజామాబాదు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వానకాలం వ్యవసాయ సాగుకు రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగులో అవసరమైన మెలకువలు అందించడం జరుగుతుందని అన్నారు. రైతు నమోదు ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. త్రాగునీటి సరఫరాపై నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఎస్సారెస్పీ, నిజాంసాగర్ జలాశయాల్లో నీటి నిల్వలు అందుబాటులో ఉన్నాయని, తాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ప్రభుత్వ పాఠశాలలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థులకు అవసరమైన సదుపాయాల పై ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీఆర్‌ఓ గీత, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోశయ్యకు ఘన నివాళి



నారాయణపేట జూలై 4:ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## : తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

అదనపు కలెక్టర్ శ్రీను



నారాయణపేట జూలై 4:నిజాం నిరంకుశ పాలనలో ప్రజల సంక్షేమం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ ఉద్యమంలో దొడ్డి కొమురయ్య అలుపెరుగని పోరాటం చేశారని అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమరయ్య వర్ధంతి సభకు హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద జ్యోతిని వెలిగించి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనలో అణిచివేతకు గురవుతున్న ప్రజల ఆత్మగౌరవం, భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం ఉద్యమంలో దొడ్డి కొమురయ్య వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితులపై చైతన్యపరిచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని తెలిపారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం దొడ్డి కొమురయ్య చేసిన పోరాటం యువతకు మార్గదర్శకమని తెలిపారు. దేశ స్వాతంత్రం, ప్రజల సంక్షేమం కోసం వీరోచితంగా పోరాడి, ప్రాణ త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాజేందర్ గౌడ్,ఎస్ . సి.కార్పొరేషన్ ఈ.డి.అబ్దుల్ ఖలీల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అశ్వారావుపేట లో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి



లోకల్ గైడ్ : అశ్వారావుపేట ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్, దివంగత సీనియర్ కాంగ్రెస్ నేత కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలను శనివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక చాంబర్ ఆఫ్ కామర్స్, వాసవి క్లబ్, మరియు ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని రోశయ్య విగ్రహానికి పలువురు ప్రముఖులు, సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వక్తలు మాట్లాడుతూ సరళమైన జీవన విధానం, నిబద్ధత గల రాజకీయం, తిరుగులేని పరిపాలనా దక్షతకు మారుపేరుగా రోశయ్య నిలిచారని కొనియాడారు. రాష్ట్ర ఆర్థిక మంత్రిగా రికార్డు స్థాయిలో బడ్జెట్‌లను ప్రవేశపెట్టడమే కాకుండా, ముఖ్యమంత్రిగా, గవర్నర్‌గా ఆయన రాష్ట్ర అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తుచేసుకున్నారు. విలువలతో కూడిన ఆయన రాజకీయ జీవితం నేటి యువతకు ఎంతో ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వాసవి క్లబ్ సభ్యులు, మండల మరియు పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు, ఆర్యవైశ్య మహాసభ పెద్దలు, మరియు పట్టణ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని రోశయ్య కు ఘన నివాళులు అర్పించారు.

## షేర్స్ బజార్. పేరిట ప్రజలకు కుచ్చుటోపి పెట్టిన భూపాల్ నాయక్....

అధిక వడ్డీ ఆశ చూపి కోట్ల రూపాయలు టోకరా....కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ ను నమ్మి మోసపోయిన పెట్టుబడిదారులు....సైబరాబాద్ ఈ.ఓ.డబల్యూ అధికారాలు ల ను ఆశ్రయించిన బాధితులు...




లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : ?అధిక వడ్డీలు ఇస్తామంటూ నమ్మబలికి, అమాయక ప్రజల నుంచి వేల కోట్ల రూపాయలు వసూలు చేసి చేతులెత్తేసిన 'కిసాన్ పరివార్' సంస్థల నిర్వాహకుడు భూపాల్ నాయక్ ఉదంతం వెలుగులోకి వచ్చింది. కిసాన్ పరివార్, కిసాన్ పరివార్ లిమిటెడ్, కిసాన్ పరివార్ ఇండస్ట్రీస్, షేర్స్ బజార్ పేరిట కంపెనీలను స్థాపించిన భూపాల్ నాయక్, పెట్టుబడిదారులను భారీగా ఆకర్షించి చివరకు బోర్డు తిప్పేశాడు.శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్ట్ఈ భారీ కుంభకోణానికి సంబంధించి గుజరాత్ పోలీసులు గతంలోనే భూపాల్ నాయక్‌పై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. కాగా, పది రోజుల క్రితం శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో నిందితుడిని అదుపులోకి తీసుకున్న శంషాబాద్ పోలీసులు, తదుపరి విచారణ నిమిత్తం అతడిని గుజరాత్ పోలీసులకు అప్పగించారు. ప్రస్తుతం నిందితుడిని గుజరాత్ నుండి హైదరాబాద్‌కు తీసుకువస్తున్నట్లు సమాచారం.సైబరాబాద్ సీపీ ఆఫీస్ మెట్లెక్కిన బాధితులుతమకు జరిగిన అన్యాయంపై బాధితులు శనివారం సైబరాబాద్ సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. 2022 నుంచి తాము ఈ సంస్థలో పెట్టుబడులు పెడుతున్నామని, ప్రారంభంలో ఏడాది పాటు సక్రమంగానే వడ్డీలు చెల్లించి, ఆ తర్వాత నమ్మించి ముంచేశారని మీడియా ముందు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘోరంపై స్పందించిన పోలీసులు, విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని బాధితులకు హామీ ఇచ్చారు.దేశవ్యాప్తంగా 6,000 మంది బాధితులుఈ కుంభకోణంలో దేశవ్యాప్తంగా సుమారు 6,000 మంది బాధితులు ఉన్నట్లు తెలుస్తోంది. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లోనే దాదాపు 1,200 మంది వరకు మోసపోయారు. మధ్యతరగతి ప్రజలే లక్ష్యంగా ఈ మోసం సాగింది.బాధిత మహిళ ఆవేదన:"నా కూతురి పెళ్లి కోసం దాచుకున్న డబ్బులన్నీ ఎక్కువ వడ్డీ వస్తుందనే ఆశతో ఇందులో పెట్టుబడి పెట్టాను. తీరా వీళు బోర్డు తిప్పేయడంతో వేరే దారి లేక అప్పులు చేసి కూతురి పెళ్లి చేయాల్సి వచ్చింది. మాలాంటి మధ్యతరగతి వాళ్లంతా రోడ్డున పడ్డారు. ప్రభుత్వమే చొరవ తీసుకుని మాకు న్యాయం చేయాలి అన్ని వారు కోరారు.కంపెనీల పేరిట వేల కోట్లు వసూలు చేసిన ఈ భారీ స్కామ్‌పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు.'

## దొడ్డి కొమురయ్య ఆశయాలు స్ఫూర్తిదాయకం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, లోకల్ గైడ్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ ఎలిఫెంట్ కూడలిలోని ఆయన విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి, గుండారపు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య మహోన్నత వ్యక్తిత్వం కలిగిన నాయకుడని అన్నారు. విసునూరు దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడుతూ వెట్టిచాకిరి నిర్మూలన కోసం ఆయన చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం కోసం పోరాడిన ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శమని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు హమాలీ శ్రీనివాస్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ యాదవ్, ఎల్లేష్ యాదవ్, యాదగిరి, నర్సింగ్ రావు, శ్రీశైలం, బక్కయ్య, గట్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి
- 80వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన.
- కురవ సంఘం నాయకులు,ప్రజాప్రతినిధులు,



లోకల్ గైడ్/తాండూర్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని తాండూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని యశోధనగర్ పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి వివిధ రాజకీయ, సామాజిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీరజ బాల్‌రెడ్డి మాట్లాడుతూ, దేశం, రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సమాజం ముందుకు సాగాలని అన్నారు. తాండూరులో మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. మాజీ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్ మాట్లాడుతూ, మహనీయుల జయంతులు, వర్ధంతులను కుల, మత, రాజకీయాలకు అతీతంగా సమిష్టిగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం బీసీ సంఘం నాయకులు పలువురు మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. దొడ్డి కొమరయ్య ఒక సామాజిక వర్గం కసమే కాకుండా, అన్ని సామాజిక వర్గాల కోసం ప్రాణ త్యాగం చేశారన్నారు. కావున, కులమతాలకతీతంగా మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం పట్టణ అధ్యక్షుడు మరాఠీ నర్సింహులు, పూజారి పాండు,కంజర్ల విజయలక్ష్మి, అడ్వకేట్ గోపాల్, నాగారం జగదీశ్వర్, మిట్టి మహేష్, కురువ మల్లప్ప, గొల్లచెరువు నాగప్ప, బీసీ రాజ్‌కుమార్, రాజు గౌడ్, సంతోష్ గౌడ్, ఇర్షాద్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పరబ్రహ్మ స్వరూపం.

- ఆకలితో ఉన్న వారికి భోజనం పెట్టడం గొప్ప పుణ్యం.
- కంజర్ల విజయలక్ష్మి యాదవ్- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదాన కార్యక్రమం



లోకల్ గైడ్/తాండూర్:అన్నదానం మహాదానం.. అన్నం పరబ్రహ్మ స్వరూపమని కంచర్ల విజయలక్ష్మి పేర్కొన్నారు. శనివారం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా కంచర్ల విజయలక్ష్మి యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాండూరులోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంజర్ల విజయలక్ష్మి యాదవ్ స్వయంగా రోగులకు భోజనం పంపిణీ చేసి వారి ఆరోగ్యాన్ని ఆకాంక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... "అన్నం పరబ్రహ్మ స్వరూపం. ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం కన్నా గొప్ప దానం మరొకటి లేదు. అన్నదానం చేయడం వల్ల మనసుకు తృప్తి లభించడమే కాకుండా పుణ్యం కూడా లభిస్తుంది" అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమరయ్య సేవా స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వారికి, రోగులకు, అవసరమైన వారికి తోడ్పాటు అందించడం ద్వారా మహనీయులకు నిజమైన నివాళి అర్పించినవారమవుతామని ఆమె అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో యువత, సామాజిక సంస్థలు, ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు, వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# నేను రాజీనామాకు సిద్ధం.. మీరు సిద్ధమేనా?



లోకల్ గైడ్/తాండూరు: వార్డు అభివృద్ధిపై తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, బిజెపి కౌన్సిలర్లు వ్యక్తిగత విమర్శలకు దిగడం సరైన రాజకీయ విధానం కాదని 19వ వార్డు కౌన్సిలర్ జుంటుపల్లి వెంకటేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తాను ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో కేవలం వార్డు అభివృద్ధి అంశాలపై బీఆర్ఎస్, బీజేపీ ప్రజాప్రతినిధులను ప్రశ్నించానని తెలిపారు. అయితే, దీనికి ప్రతిగా బీజేపీ కౌన్సిలర్లు ప్రత్యేకంగా విలేకరుల సమావేశం నిర్వహించి... తన వ్యక్తిగత విషయాలను ప్రస్తావించారని, గత ప్రభుత్వ హయాంలో తనకు దళిత బంధు పథకం వచ్చిందని, లేనిపోని ఆరోపణలు చేస్తూ తనను అప్రతిష్ఠపాలు చేసే ప్రయత్నం చేశారని అన్నారు. ముగ్గురు కౌన్సిలర్ లకు సూటిగా సవాల్ చేస్తున్న నేను కౌన్సిలర్ పదవికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. బీజేపీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు సిద్ధంగా ఉన్నారా అని అన్నారు. వెంటనే తమ పదవులకు రాజీనామా చేసి ప్రజాక్షేత్రంలోకి రావాలి అని సవాల్ చేశారు. రాజీనామా తర్వాత ప్రజలే నిర్ణయిస్తారు ఎవరి పనితీరు ఎలా ఉందోనాని. ముఖ్యంగా 23వ వార్డు బీజేపీ కౌన్సిలర్ కిరణ్‌ను ఉద్దేశిస్తూ, "మీ అమ్మ లలిత అధికారంలో ఉన్నప్పుడు నువ్వు చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు ప్రజలకు తెలియవా? మర్చిపోయావా?" అని వ్యాఖ్యానించారు. "మరొకసారి చెప్తున్నా నా దగ్గర మీరు చేసిన దౌర్జన్యాలకు సంబంధించి అన్ని ఆధారాలు ఉన్నాయి. నా జోలికి వస్తే ఇంకోసారి బాగుండదు" అని హెచ్చరించారు.

# అన్ని సముదాయలకుపన్ను రివిజన్ ప్రారంభం...




మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని నివాస గృహాలు,వాణిజ్య సముదాయాలు,దుకాణాలు ఇతర భవనాలకు సంబంధించిన ఆస్తి పన్నుల రివిజన్ కార్యక్రమం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్ నేతృత్వంలో అధికారులు శనివారం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు,మున్సిపల్ పరిపాలన శాఖ ఆదేశాల మేరకు పట్టణ పరిధిలోని ప్రతి ఇంటి,ప్రతి షాపు,ప్రతి వాణిజ్య భవనాల ప్రస్తుత వివరాలను సేకరించి,వాస్తవ కొలతల ఆధారంగా ఆస్తి పన్నులు సవరించే కార్యక్రమం కొనసాగుతోందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పారదర్శకంగా,వేగవంతంగా పూర్తి చేయడానికి మున్సిపాలిటీ పరిధిలో 10ప్రత్యేక సర్వే బృందాలను నియమించినట్లు తెలిపారు. ఈ బృందాలు ఇంటింటికీ వెళ్లి భవనాల పొడవు,వెడల్పు,నిర్మాణ విస్తీర్ణం,వినియోగ విధానం,అంతస్తుల సంఖ్య,నిర్మాణ రకం తదితర వివరాలను నమోదు చేయడంతో పాటు ఆధునిక కొలత పరికరాలతో భవనాలను కొలుస్తున్నారని,అనంతరం సేకరించిన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేసి,ప్రభుత్వ నిబంధనల ప్రకారం పన్నుల రివిజన్ చేపడతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధికి ఆస్తి పన్నులు ప్రధాన ఆదాయ వనరని తెలిపారు. ప్రజలు చెల్లించే పన్నులతోనే రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పారిశుధ్యం, తాగునీటి సరఫరా, పార్కుల అభివృద్ధి, మురుగు కాలువల నిర్వహణ వంటి మౌలిక వసతులను మరింత మెరుగుపరచడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సర్వేలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. సర్వే బృందాలు ఇంటికి వచ్చినప్పుడు భవనాలకు సంబంధించిన సరైన వివరాలను అందించాలని, ఎటువంటి సమాచారం దాచిపెట్టకుండా సహకరించాలని సూచించారు. భవనాల కొలతలు తీసుకునేందుకు సిబ్బందికి అనుమతి ఇవ్వాలని,అధికారులు అడిగే వివరాలను సక్రమంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. కొంతకాలం క్రితం నిర్మించిన అదనపు గదులు,కొత్త అంతస్తులు,షాపులుగా మారిన భవనాలు,వినియోగంలో మార్పులు జరిగినట్లయితే వాటిని తప్పనిసరిగా తెలియజేయాలని కమిషనర్ సూచించారు. దీంతో భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరైన పన్ను నిర్ణయించబడుతుందని తెలిపారు. సర్వే బృందాలు తమ అధికారిక గుర్తింపు కార్డులతో ప్రజలను సంప్రదిస్తాయని,ప్రజలు ఎటువంటి అపోహలకు గురికాకుండా వారికి సహకరించాలని కోరారు. ఎవరైనా అధికారుల పేరుతో తప్పుడు వివరాలు సేకరించే ప్రయత్నం చేసినా,డబ్బులు డిమాండ్ చేసినా వెంటనే మున్సిపల్ కార్యాలయానికి సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆస్తి పన్నుల రివిజన్ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా జరుగుతుందని,ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా ప్రతి భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తారని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం మాత్రమే పన్నులు నిర్ణయించబడతాయని,ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. బెల్లంపల్లి పట్టణాన్ని పరిశుభ్రంగా,అభివృద్ధి చెందిన ఆధునిక నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా మున్సిపాలిటీ చేపడుతున్న ఈ కార్యక్రమానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో ఆస్తి పన్నుల రివిజన్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేసి,పట్టణ అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఓఆర్ భుజంగరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా.ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై రౌండ్ టేబుల్ సమావేశం



లోకల్ గైడ్. ఖమ్మం ఖమ్మం జిల్లా, ఖమ్మం నియోజకవర్గంలో విద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మీజ అభ్యర్థి లిఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో సరిగమ ఫంక్షన్ హాల్‌లో అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కళాశాలల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మీజ తాత మధు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూవిద్య, వైద్యం ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కులు. ప్రపంచంలో ఎక్కడైనా వాటి బాధ్యత ప్రభుత్వానిదే. ఉన్నత విద్యలో కళాశాలల ఏర్పాటుకు, సీట్ల పెంపుదలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం ప్రధాన కారణమైంది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం, అనంతరం 2014 నుంచి 2023 వరకు కేసీఆర్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిరాటంకంగా అమలు చేసింది. కేసీఆర్ హయాంలో ఏ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలను అదే ఏడాదిలో చెల్లించేవారని, రాష్ట్ర విభజన సమయంలో వచ్చిన రూ.2 వేల కోట్ల బకాయిలను కూడా తెలంగాణ ప్రభుత్వం చెల్లించిందన్నారు. కరోనా సమయంలో ఆదాయం తగ్గినా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఒక్కరోజు కూడా ఆగలేదని గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి మంచి పథకాలను కొనసాగిస్తామని కేసీఆర్ స్పష్టంగా చెప్పి అమలు చేశారని అన్నారు. విద్యార్థులు, కళాశాలల యాజమాన్యాలు ఇబ్బంది పడకుండా కేసీఆర్ ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. పిల్లల భవిష్యత్తుతో ముడిపడిన పథకంపై ఎలాంటి ఆంక్షలు విధించలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో కేవలం రూ.600 కోట్లే విడుదల చేసి, కోర్టులు, యాజమాన్యాల ఒత్తిడితో మాత్రమే కొంత చెల్లించిందని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విద్యార్థుల సమస్యగా కాకుండా కళాశాలల యాజమాన్యాల సమస్యగా మార్చారని ఆరోపించారు. దసరా, దీపావళి పేరుతో విడతలవారీగా చెల్లింపులు చేసి బోనస్ ఇచ్చినట్లు ప్రచారం చేశారని విమర్శించారు. ప్రశ్నించిన కళాశాలలను ప్రభుత్వం బెదిరిస్తోందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ కాలం బకాయిలు చెల్లించమని నిరాకరించడం ప్రభుత్వ బాధ్యత నుంచి తప్పించుకోవడమేనన్నారు. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ అని, గత ప్రభుత్వ బకాయిలు చెల్లించడం కూడా ప్రభుత్వ బాధ్యతేనన్నారు. ప్రతి సంవత్సరం రూ.2,500--3,000 కోట్లు విడుదల చేస్తే ఈ సమస్యే ఉండదన్నారు. డబ్బులు లేవని చెప్పే ప్రభుత్వం మూసీ ప్రాజెక్టు, ఫ్యూచర్ సిటీ పేరుతో లక్షల కోట్ల ప్రాజెక్టులు చేపడుతోందని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రూ.9 వేల కోట్లు ఖర్చు చేయలేని పరిస్థితి ఎందుకు వచ్చిందని నిలదీశారు. ప్రభుత్వ కళాశాలలు నిర్మించడంకంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా విద్య అందించడం ప్రభుత్వానికి తక్కువ భారం అని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తోందని ఆరోపించారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి తన వద్దే ఉంచుకోవడం వెనుక కూడా ఇదే ఉద్దేశమని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. విద్యాశాఖ మంత్రిగా ముఖ్యమంత్రి పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఈ సమావేశం ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. మీజ తాత మధు మాట్లాడుతూఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పూర్తిగా విడుదల చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థి సంఘాలు, వామపక్షాలు చేపట్టే ఉమ్మడి కార్యాచరణకు బీఆర్ఎస్ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ సమస్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మలుస్తామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎలాంటి పోరాటానికైనా బీఆర్ఎస్ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల ఆందోళనకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూవిద్యార్థులకు రావాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి. ఈ అంశం రాజకీయాలకు అతీతంగా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించినది. విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కళాశాలల యాజమాన్యాలు, తల్లిదండ్రులు అందరూ ఒకే వేదికపైకి రావడం ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికే. బకాయిలు చెల్లించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.

# తెలంగాణ రైతంగా పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



లోకల్ గైడ్, తెలంగాణ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ సమావేశ మందిరంలో అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గారు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడిగా దొడ్డి కొమురయ్య చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని దొడ్డి కొమురయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు...




బెల్లంపల్లి (లోకల్ గైడ్)తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 80వ వర్ధంతి వేడుకలను సిపిఐ నాయకులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి మాట్లాడుతు భూమికోసం,భుక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కడివండి గ్రామంలో విసునూరి దేశ్‌ముఖ్ గుండాలు,రజాకర్ల తూటాలకు బలి అయిన పోరాటాలు చిరస్మరణీయమని అన్నారు. అలాంటి అమరుల త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో ఇంకా అసమానతలు కొనసాగుతున్నాయని,వ్యవసాయం చేయడానికి భూమి లేక నివసించడానికి ఇల్లు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇండ్లు లేకుండా నివసించే ప్రజలకు ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని,వ్యవసాయం చేసుకోడానికి నిరుపేదలకు వ్యవసాయ భూమి ఇవ్వాలని,పోడు వ్యవసాయం చేసుకుంటున్న వారికి పట్టాలు ఇవ్వాలని,అమరుల త్యాగాల స్ఫూర్తితో ప్రజలను చైతన్యపరిచి దీర్ఘకాలిక పోరాటాలకు పార్టీ సభ్యులు సానుభూతిపరులు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లంపూర్ణిమ,బొంతల లక్ష్మీనారాయణ,రత్నం రాజం,బండారి శంకర్,పులిపాక స్వామి దాస్,భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా...రైతు సంక్షేమానికి పెద్దపీట జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 04 : తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, రైతాంగ ప్రయోజనాలు కాపాడడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. నిజామాబాద్ నగరంలోని శ్రద్ధానంద్ గంజ్ (మార్కెట్ యార్డు)లో రూ. 6.56 కోట్ల నిధులతో చేపడుతున్న షెడ్ల నిర్మాణాలు, మడిగెలు, సోలార్ విద్యుత్ తదితర పనులకు మంత్రి సీతక్క శనివారం నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ ఆర్.భూపతిరెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి, నగర మేయర్ ఉమారాణి తదితరులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి సీతక్క మాట్లాడుతూ, రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోందని, రాష్ట్రంలో రైతాంగ ప్రభుత్వం కొనసాగుతోందని అన్నారు. అప్పుల భారం వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులు నెలకొని ఉన్నప్పటికీ రైతులకు పంట రుణాల మాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యానికి బోనస్ అందజేయడం జరుగుతోందని గుర్తు చేశారు. రాష్ట్ర చరిత్రలోనే మునుపెన్నడూ లేనివిధంగా యాసంగి సీజన్ లో పెద్ద ఎత్తున పంటలు సాగు చేశారని అన్నారు. ప్రతి పంటకు పూర్తిస్థాయిలో మద్దతు ధర చెల్లిస్తూ, చివరి గింజ వరకు కూడా ప్రభుత్వమే పంటలను కొనుగోలు చేసి రైతులను ఆదుకుందని తెలిపారు. పేద కుటుంబాలు కూడా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. తమకు అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల సంక్షేమాన్ని విస్మరించకుండా, వారి అభివృద్ధే ధ్యేయంగా అహరహం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎల్లవేళలా అండదండగా నిలువాలని కోరారు. కాగా, రాష్ట్రంలో పేరెన్నికగన్న నిజామాబాద్ మార్కెట్ యార్డుకు మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు వీలుగా ముఖ్యమంత్రి, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖా మంత్రితో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు. మార్కెట్ యార్డులోని అర్హులైన హమాలీలకు ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ లు మంజూరు చేసేలా చొరవ చూపుతానని అన్నారు. హమాలీల కోసం ప్రత్యేకంగా బోర్డును ప్రకటించారని, ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస వేతన చట్టాన్ని ప్రకటించారని గుర్తు చేశారు. నిజామాబాద్ నగర సర్వతోముఖాభివృద్ధి కోసం త్వరలోనే మాస్టర్ ప్లాన్ అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. తద్వారా నగర ప్రజలకు అనేక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, విరివిగా నిధులు మంజూరు అవుతాయని మంత్రి సీతక్క అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి అధ్యక్షత వహించగా, అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, నగరపాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేష్ రెడ్డి, ఎ.ఎం.సీ పాలకవర్గ ప్రతినిధులు, రైతులు, హమాలీలు, గుమాస్తాలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత, నిజాయితీతో ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడు రోశయ్య - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



లోకల్ గైడ్. ఖమ్మంసుదీర్ఘ రాజకీయ అనుభవంతో విశిష్ట సేవలందించిన మహానేత రోశయ్యరోశయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలిమాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ఖమ్మం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య గుంటూరు లో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు. 1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య, మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు--భవనాలు, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు అనేక కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, నైపుణ్యం ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రోశయ్య, అనంతరం 2011 ఆగస్టు 31న తమిళనాడు గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి, 2016 ఆగస్టు 30 వరకు ఆ పదవిలో విశిష్ట సేవలందించారని కలెక్టర్ తెలిపారు. రోశయ్య నిరాడంబర జీవన విధానం, పరిపాలనా అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న కలెక్టర్, ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

# నిజామాబాద్ జిల్లాలో ఆహార భద్రతా అధికారుల ఆకస్మిక తనిఖీలు



నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జులై 04: నిజామాబాద్ జిల్లా ఆహార భద్రతా శాఖ అధికారులు గత రెండు రోజులుగా వివిధ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, రెస్టారెంట్లు, హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.

**తనిఖీల్లో గుర్తించిన ప్రధాన లోపాలు:**

1. అసంతృప్తికర పరిశుభ్రత - వంటశాలలు మరియు పాత్రలు అపరిశుభ్రంగా ఉండడం2. నిషేధిత సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడకం 3. కృత్రిమ రంగు వేసిన మాంసం అమ్మకానికి ఉంచడం 4. ఫ్రిజ్‌లో ఆహారాన్ని సరైన పద్ధతిలో నిల్వ చేయకపోవడం - కలుషితమైన ఆహారాన్ని వెంటనే ధ్వంసం చేయించడం జరిగింది5. మూతలు లేని పాత్రల్లో ఆహారాన్ని బహిరంగంగా ఉంచడం

**అధికారుల హెచ్చరిక:**

ప్రస్తుతం వర్షాకాలం కావడంతో ఆహార వ్యాపారులు ఆహార పరిశుభ్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. నిర్లక్ష్యం కారణంగా ఆహారం కలుషితమై ప్రజారోగ్యానికి హాని కలిగే అవకాశం ఉంది.

**తీసుకున్న చర్యలు:**

నిబంధనలు ఉల్లంఘించిన ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లకు ఫీూూా× చట్టం 2006 సెక్షన్ 32 ప్రకారం ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయబడతాయి. 14 రోజుల్లో లోపాలను సరిచేయని వారిపై కఠినంగా జరిమానాలు విధించి, లైసెన్స్ రద్దు చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఆహార భద్రతా అధికారిణి పేర్కొన్నారు. లైసెన్స్ లేని మరియు అపరిశుభ్రంగా ఉన్న దుకాణాల నుండి ఆహారాన్ని కొనుగోలు చేయవద్దని ప్రజలకు ఆహార భద్రతా శాఖ విజ్ఞప్తి చేస్తోంది.

## రెండు దశాబ్దాల ప్రజా ప్రస్థానం యువతకు స్ఫూర్తి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు**



లోకల్ గైడ్ ఆమనగల్లు, జూలై 4 : ప్రజా జీవితంలో విజయవంతంగా రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటీసీగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి ప్రజల విశ్వాసంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి ఎదగడం ఆయన కృషి, పట్టుదల, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనమని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి 20 ఏళ్ల ప్రజా ప్రస్థానం నేటి యువతకు ఆదర్శప్రాయమని, భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. రాజకీయ జీవితానికి పునాది వేసిన నేలను మరువకుండా అదే ప్రాంతంలో కృతజ్ఞత సభ నిర్వహించడం ఆయన వ్యక్తిత్వానికి అద్దం పడుతుందని పేర్కొన్నారు. కొండారెడ్డిపల్లి ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా రాష్ట్ర అత్యున్నత పదవిని అలంకరించడం కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు గర్వకారణమని ఎమ్మెల్యే అన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి అత్తగారి స్వగ్రామం మాడుగుల కూడా ఇదే ప్రాంతంలో ఉండటం ఈ ప్రాంత ప్రజలతో ఆయనకు ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని మరింత బలపరుస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం, సుపరిపాలన దిశగా వేగంగా పయనిస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వ విధానాలుగా మలుస్తూ అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి పథకం, వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్, అభయహస్తం, రైతు రుణమాఫీ, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, కులగణన, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ వంటి కార్యక్రమాలు ప్రజా సంక్షేమ పాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే వివరించారు. అన్ని రంగాల్లో తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ఆయన మరెన్నో విజయాలు సాధిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆకాంక్షించారు. మరొకసారి ఆయనకు హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు

## ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని

ఏ సి ఎఫ్



గండిపేట్, జూలై 4 (లోకల్ గైడ్): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యుల బృందం అన్నారు. శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ డివిజన్ 121, 122 &123 బండ్లగూడ జాగిర్, కిస్మత్పూర్, హైదర్షాకోట్ వార్డ్ లలో పౌర సమస్యలను ఏసిఎఫ్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాలనీ ప్రజలు ఇబ్బందులు పెడుతున్న పలు పెండింగ్ పనులు పౌర సమస్యలను వెంటనే చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. వర్షాకాలం నేపథ్యంలో కాలనీలలో పారిశుద్ధ్య o డ్రైనేజ్ మురుగునీరు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు ముక్కు మూసుకొని వెళ్ళవలసిన పరిస్థితి నెలకొన్నదని వారు అసంతృప్తి వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య కార్మికుల సిబ్బంది సంఖ్యను పెంపొందించాలని వారు అధికారులను కోరారు. ముఖ్యంగా తాగునీటి సరఫరా, విద్యుత్తు సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు చెత్త తరలించే వాహనాలను సరిపడా ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. పెండింగ్లో ఉన్న పనులు అన్నిటిని త్వరగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. పై పేర్కొన్న సమస్యలన్నిటికీ వెంటనే చర్యలు చేపడుతామని జిహెచ్ఎంసి అధికారులు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ సి ఎఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, వంశీ, హేమ శేఖర్ రవి రాజ్, నర్సింలు ఏ సి ఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ నిందితులకు కోర్టు ఆదేశాలతో ఒక రోజు సామాజిక సేవ

**ట్రాఫిక్ విధుల్లో పాల్గొన్న పదకొండు మంది నిందితులు -- మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు . జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల ప్రాణాల రక్షణ లక్ష్యంగా నల్లగొండ జిల్లా పోలీస్ చేపడుతున్న ప్రత్యేక తనిఖీల్లో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో గత మంగళవారం నిర్వహించిన ప్రత్యేక నాకా బందీలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 36 మంది వాహనదారులను గుర్తించి కేసులు నమోదు చేశారు. అనంతరం నేడు వారందరినీ గౌరవ న్యాయస్థానంలో హాజరుపరచగా, కేసులను విచారించిన న్యాయస్థానం తగిన శిక్షలు విధించింది. వీరిలో పదకొండు మంది నిందితులకు ప్రజల్లో అవగాహన పెంపొందించే ఉద్దేశంతో ఒక రోజు పాటు ట్రాఫిక్ విధుల్లో సామాజిక సేవ నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. కోర్టు ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసుల పర్యవేక్షణలో వారు ట్రాఫిక్ నియంత్రణ విధుల్లో పాల్గొని, ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనం నడపడం అనేది కేవలం చట్ట ఉల్లంఘన మాత్రమే కాదని, అమాయకుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే అత్యంత బాధ్యతారాహిత్య చర్య అని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కారణంగా ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతుండగా, మరెందరో తీవ్ర గాయాలతో జీవితాంతం వికలాంగులుగా మారుతున్నారని అన్నారు. మద్యం సేవించి వాహనం నడిపే వారిపై ఎలాంటి కనికరం ఉండదని, చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరుస్తామని, న్యాయస్థానం విధించే జరిమానాలు, జైలు శిక్షలు, డ్రైవింగ్ లైసెన్స్ రద్దు వంటి చర్యలతో పాటు అవసరమైతే సామాజిక సేవ శిక్షలు కూడా విధించబడతాయని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తన కుటుంబ సభ్యుల గురించి, తన కోసం ఎదురుచూస్తున్న వారి గురించి ఒక్కసారి ఆలోచించి మద్యం సేవించిన అనంతరం ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనం నడపకూడదని సూచించారు. అవసరమైతే క్యాబ్, ఆటో లేదా ఇతర ప్రత్యామ్నాయ రవాణా సదుపాయాలను వినియోగించాలని, బాధ్యతాయుతమైన పౌరులుగా ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు మరింత విస్తృతంగా, నిరంతరాయంగా కొనసాగుతాయని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.

## రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించాలి రమణ



నారాయణపేట జూలై 4: అథ్లెటిక్స్ పోటీలో రాణించి రాష్ట్ర స్థాయిలో పతకాలు. సాధించాలని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి రమణ అన్నారు. శనివారంనారాయణపేట మినీ స్టేడియం లో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్షిప్ అండర్ 8,10,12,14, మిడిల్ అండ్ లాంగ్ డిస్టెన్స్ మీట్ అండర్ 16,18, 20, మెన్ అండ్ ఉమెన్ పరుగు పోటీలను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ రమణ జెండా ఊపి పరుగు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 12 మరియు 18 తేదీలలో హైదరాబాద్ ,మెదక్ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు .ఈ కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హారిక దేవి , ఈనాడు లక్ష్య కోచ్ జగదీష్ , పీడీ బీరప్ప , గణేష్ , అక్తర్ పాషా , మహేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే పాటించండి.. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి

**చిన్నకోడూరులో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి అవగాహన కార్యక్రమం**



లోకల్ గైడ్ చిన్నకోడూరు, జూలై 4: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ చిన్నకోడూరు మండలంలో వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి డ్రై డే ప్రాముఖ్యతను వివరించడంతో పాటు, దోమలు వృద్ధి చెందకుండా నీరు నిల్వ ఉండే పాత్రలు, కూలర్లు, టైర్లు, కొబ్బరి చిప్పలు తదితర ప్రాంతాలను ప్రతి వారం శుభ్రం చేయాలని ప్రజలకు సూచించారు. అలాగే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. దోమల నివారణ మందు పిచికారీ చేపట్టిన ఆరోగ్య సిబ్బంది, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, జ్వరం లేదా ఇతర అనారోగ్య లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు. గ్రామస్తులు ఆరోగ్య శాఖ సూచనలను పాటిస్తూ డ్రై డే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నేరాల నియంత్రణకు కృషి చేయాలి బాసర జోన్ -2 డీ ఐ జి భాస్కరన్



నిజామాబాద్? జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 4: నేరాల నియంత్రణ కోసం కృషి చేయాలని..నిఘా వ్యవస్థను పటిష్టపర్చాలని బాసర జోన్?--2 డీఐజీ భాస్కరన్ అన్నారు. నిజామాబాదు నగరంలోని పోలీస్ కమీషనర్ కార్యాలయంలో నిజామాబాద్ , నిర్మల్ , ఆదిలాబాద్ , జగిత్యాల జిల్లాల స్థాయి అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. వివిధ అంశాల పైడీఐజీ మాట్లాడుతూ.. జిల్లాల శాంతిభద్రతల పరిస్థితి, నేర నియంత్రణ, ప్రజలకు అందుతున్న పోలీసు సేవలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పై వివరాలు తెలుసుకున్నారు.



మహిళల, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మాదక ద్రవ్యాల నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. జిల్లా వారీగా నమోదవుతున్న నేరాల తీరు, వాటి విచారణలో సాధించిన పురోగతి, నేరస్తుల పై తీసుకుంటున్న చర్యలు, వారెంట్ల అమలు పై అధికారులు ద్వారా వివరాలు తెలుసుకున్నారు. అందుతున్న ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పర్యవేక్షణ, శాంతిభద్రతలకు భంగం కలిగించే అంశాలపై డీ ఐ జి ప్రత్యేకంగా చర్చించారు. ప్రజల ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, పారదర్శకంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించి సైబర్ నేరాలను అరికట్టాలని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు యువతలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాదు పోలీస్ కమీషనర్ సాయి చైతన్య, నిర్మల్ ఎస్పీ జానకి షర్మిల, ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్, జగిత్యాల్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు ఎస్పీలు, ఏసీపీలు, సీఐలు, రిజర్వ్? విభాగం అధికారులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌ను తనిఖీ చేసిన ఈఎంఈ రాజబాబు

**అత్యవసర సేవల్లో నాణ్యతకు ప్రాధాన్యం -- వైద్య పరికరాలు, మందులపై సమీక్ష**



లోకల్ గైడ్ ఆమనగల్లు, జూలై 4 రోడ్డు ప్రమాదాలు, అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు సకాలంలో ప్రాణరక్షణ సేవలు అందించడంలో 108 అంబులెన్స్ కీలక పాత్ర పోషిస్తుందని 108 ఈఎంఈ రాజబాబు అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని ఆయన క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, అత్యవసర వైద్య సామగ్రి పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయా లేదా అని ఈఎంటీలు మహేష్, కళ్యాణ్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంబులెన్స్‌లోని ఆక్సిజన్ వ్యవస్థ, వైద్య పరికరాలు, ఇతర అత్యవసర చికిత్సా సామగ్రిని పరిశీలించి రికార్డులు, నిర్వహణ రిజిస్టర్లను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, వాహనంలో అన్ని రకాల వైద్య పరికరాలు, మందులు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని రాజబాబు సూచించారు. ఈ తనిఖీలో పీఎం జోన్ సైద్‌తో పాటు 108 సిబ్బంది పాల్గొన్నారు.

## నిబద్ధత, నిజాయితీతో ప్రజాసేవ చేసిన మహోన్నత నాయకుడు రోశయ్య - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**సుదీర్ఘ రాజకీయ అనుభవంతో విశిష్ట సేవలందించిన మహానేత రోశయ్య**

**రోశయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమానికి కృషి చేయాలి**

**మాజీ గవర్నర్ కొణిజేటి రోషయ్య జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, జూలై - 04 :లోకల్ గైడ్ :ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన కర్షక నాయకుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి, సౌమ్యత, విషయ పరిజ్ఞానం, నిబద్ధతతో కూడిన ప్రజానాయకుడు కీర్తిశేషులు కొణిజేటి రోశయ్య అని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా సేవలందించి, బడ్జెట్ రూపకల్పనలో అసాధారణ నైపుణ్యంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహానేతగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాజీ తమిళనాడు గవర్నర్ కొణిజేటి రోశయ్య 93వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన జీవిత విశేషాలు, ప్రజాసేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, కొణిజేటి రోశయ్య గుంటూరు లో జన్మించారని, గుంటూరు హిందూ కళాశాలలో కామర్స్‌లో డిగ్రీ పూర్తి చేసిన ఆయన, ఆంధ్ర ఉద్యమంతో రాజకీయ జీవితాన్ని ప్రారంభించి ప్రజా సేవలో అడుగుపెట్టారని పేర్కొన్నారు. 1968 నుంచి 1980 వరకు శాసనమండలి సభ్యుడిగా ప్రజలకు సేవలందించిన రోశయ్య, మర్రి చెన్నారెడ్డి మంత్రివర్గంలో తొలిసారిగా రోడ్లు--భవనాలు, రవాణా శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. అనంతరం పలు ముఖ్యమంత్రుల మంత్రివర్గాల్లో ఆర్థిక శాఖతో పాటు అనేక కీలక శాఖలను సమర్థవంతంగా నిర్వహించి, తన పరిపాలనా దక్షతను చాటుకున్నారని అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సమర్థంగా నడిపిస్తూ బడ్జెట్ ప్రవేశపెట్టడంలో ఆయనకు ఉన్న అపార అనుభవం, నైపుణ్యం ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందన్నారు. 2009 సెప్టెంబర్ 3 నుంచి 2010 నవంబర్ 24 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన రోశయ్య, అనంతరం 2011 ఆగస్టు 31న తమిళనాడు గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసి, 2016 ఆగస్టు 30 వరకు ఆ పదవిలో విశిష్ట సేవలందించారని కలెక్టర్ తెలిపారు. రోశయ్య నిరాడంబర జీవన విధానం, పరిపాలనా అనుభవం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్న కలెక్టర్, ఆయన చూపిన మార్గాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొని కొణిజేటి రోశయ్య చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు.

## ఖమ్మం జిల్లా లోని గురుకులాలలో 6 న ఇంటర్ ఫస్టియర్ స్పాట్ అడ్మిషన్లు..

ఖమ్మం జులై 4 : లోకల్ గైడ్ :సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలలు మరియు బాలుర జూనియర్ కళాశాలలు నందు మిగిలి ఉన్న ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ సీట్లు కొరకు స్పాట్ అడ్మిషన్లు జూలై 6. 2026న టీఎస్ డబ్ల్యూ ఆర్ జె సి టేకులపల్లి నందు జరుగుతున్నాయి, బాలుర జూనియర్ కళాశాలలో మిగిలి ఉన్న సత్తుపల్లి ,ముదిగొండ ,తిరుమలాయపాలెం, మిగిలి ఉన్న సీట్ల కొరకు తిరుమల పాలెం కాలేజీలో స్పాట్ అడ్మిషన్లు జరుగుతున్నాయిఖమ్మం జిల్లాలో ఉన్న సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ బాలికల కళాశాలలో కల్లూరు, నేలకొండపల్లి ,అడవి మల్లెల ,ఎర్రుపాలెం, దానవాయిగూడెం మధిర టేకులపల్లి , వైరా, కూసుమంచి మరియు అంబేద్కర్ . ఎంపీసీ, బైపిసి సిఇసి , ఎం ఈ సి , సీట్ల కొరకు మార్చి 2026 లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థినులు హాజరు కాగలరు. స్టడీ కులం ఆదాయం నివాస ధ్రువీకరణ పత్రాలు ఆధార్ కార్డు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తదితర అవసరమైన పత్రాలను వెంట తీసుకొని రాగలరు

## రైతన్న లను రాజును చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం..



ములుగు జిల్లా ప్రతినిధి మంగపేట( లోకల్ గైడ్ ) మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు..మంగపేట మండల కేంద్రం లోని అంబెద్కర్ సెంటర్ వైస్సార్ విగ్రహం వద్ద మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రాష్ట్రశీ లోని రైతన్నలకు ఖరీఫ్ సాగు పెట్టుబడి సాయం ను రైతన్న ల అకౌంట్ లకు విడుదల చేసినందుకు గాను రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి వ్యవసాయశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క , రెవిన్యూ శాఖ ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పఠలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ కార్యక్రమం లో..మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, అక్క చైర్మన్ తోట రమేష్ తో పాటుగా అన్ని అనుబంధ సంఘాల జిల్లా మండలాల అధ్యక్షులు,జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ ఘాతానికి పాడిపశువు మృతి కన్నీటి పర్వతమైన రైతు ఒగ్గు కృష్ణయ్య



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూక్నగర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన రైతు ఒగ్గుల కృష్ణయ్య కు చెందిన పాడి పశువు ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి బలై మరణించడం జరిగింది. ట్రాన్స్ఫార్మర్ కి ఎలాంటి రక్షణ కవచాలు లేకపోవడం వలన మూగజీవులు మేతకు వెళ్లి విద్యుత్ ఘాతానికి బలవుతున్నాయని రైతులు వాపోతున్నారు. తమ జీవనోపాధి అయిన పాడిపశువు మృతి చెందడంతో రైతు ఒగ్గు కృష్ణయ్య కన్నీటి పర్వతమయ్యారు. తమకు ప్రభుత్వం ఆదుకోవాలని కృష్ణయ్య కోరారు.

## మ్యాగ్నెట్ పాఠశాలలో ఘనంగా డాక్టర్స్ డే కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న పాఠశాల కరస్పాండెంట్ మరియు డాక్టర్ ఎండి వాజిత్ పాషా**



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్నగర్ పట్టణంలోని మాగ్నెట్ హై స్కూల్ లొ ఘనంగా డాక్టర్స్ డే నిర్వహించడం జరిగింది. డాక్టర్స్ డే అనేది వైద్యుల యొక్క పాత్ర సొసైటీలో ఎంత ప్రాముఖ్యతను గురించి విద్యార్థులకు తెలియజేయడంతో పాటు ప్రపంచం డాక్టర్స్ యొక్క అవసరాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ తరగతులకు సంబంధించిన విద్యార్థులు డాక్టర్స్ వేషధారణలో డాక్టర్లుగా తమ తోటి విద్యార్థులకు వైద్య సేవలు నిర్వహించడం జరిగింది. పిల్లల వైద్యముకు సంబంధించి ఆరోగ్య పరిస్థితిలకు సంబంధించి కొన్ని రకాల పరీక్షలు దానితోపాటు కొన్ని రకాల మెడిసిన్స్ కూడా ఇవ్వడం జరిగింది. దీనివల్ల విద్యార్థులలో డాక్టర్ల ప్రాముఖ్యతను తెలియచెప్పకావడానికి ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ ఎండి వాజిద్ పాషా మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరికులం డైరెక్టర్ వినోద్ పాఠశాల ప్రిన్సిపల్ ఆనంద్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ ఆసిఫ్ ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఇతర బృందం పాల్గొనడం జరిగింది.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు దశబ్దలా రాజకీయ ప్రస్థానానికి శుభాకాంక్షలు

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 4 : ప్రజా జీవితంలో విజయవంతంగా 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికీ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ చారవాణి ద్వారా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ, ప్రజా సేవ పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చూపుతున్న అంకితభావం, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన కొనసాగిస్తున్న పాలన మరింత విజయవంతంగా సాగాలని ఆకాంక్షించారు. జడ్పీటీసీగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్థాయికి చేరుకోవడం ఆయన పట్టుదల, ప్రజల పట్ల నిబద్ధత, నిరంతర కృషికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి పదవిని ప్రజా సేవకు వేదికగా మలుచుకుంటూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకున్న నాయకుడిగా రేవంత్ రెడ్డి ఎదిగారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రస్తుతం రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, సంక్షేమం అనే ప్రధాన లక్ష్యాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, ఆదివాసీలు, గిరిజనులు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కేంద్రబిందువుగా చేసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు తెలంగాణ అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశిస్తున్నాయని అన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ, సంక్షేమం--అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి నాయకత్వం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజా సేవలో రెండు దశాబ్దాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా జీవితంలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఆకాంక్షించారు.

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

ఆదివారం - 05 - జూలై - 2026

# అత్యంత విషపూరితమైన గడ్డిమందు పారాక్వాట్..! ప్లీజ్ క్విట్



అత్యంత విషపూరితమైన (హై అక్యూట్ టాక్సిసిటీ) గడ్డి/కలుపు మందు పారాక్వాట్‌ను నిషేధించాలన్న డిమాండ్ ఊపందుకుంది. దీన్ని 9 పంటల్లో గడ్డి/కలుపు నివారణకు వినియోగించడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అయితే, 25 పంటల్లో దీన్ని తెలిసో తెలియకో వాడుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ మందును చల్లేటప్పుడు జాగ్రత్తలు తగిన రీతిలో తీసుకోకపోవటం వల్ల రైతులు, రైతుకూలీలు ఆ విషప్రభావానికి తీవ్రఅస్వస్థతకు గురై చనిపోతున్నారు. ఈ ప్రమాదకరమైన రసాయనం గాలి ద్వారా పీల్చినా, క్షణికావేశంలో తాగినా, దీన్ని చల్లిన నేలపై నడిచేటప్పుడు ముల్లు గుచ్చుకున్నా శరీరం విషపూరితమవుతుంది. ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, గుండె దెబ్బతింటాయి. దీని ప్రభావాన్ని అడ్డుకోవటానికి ఇప్పటి వరకు విరుగుడు చికిత్స అందుబాటులో లేదు. ఈ కారణంగా పారాక్వాట్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే నిషేధించాలన్న డిమాండ్ నానాటికీ బలపడుతోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, డాక్టర్స్ ఎగెనెస్ట్ పారాక్వాట్ పాయిజన్ సంస్థలు సంయుక్తంగా హైదరాబాద్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్‌లో పలువురు పాల్గొని నిషేధం కోసం పోరాడతామన్నారు. ఇప్పటికే ఒడిషా, కేరళ రాష్ట్రాల్లో నిషేధించారు. తెలుగు రాష్ట్రాల్లోనూ నిషేధించాల్సిన అవసరం ఉంది. పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా కొన్ని సంవత్సరాల క్రితమే రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించి నిషేధించాలని కోరింది. ఈ నేపథ్యంలో అసలు పారాక్వాట్ కలుపు/గడ్డి మందు పూర్వాపరాలేమిటో తరచి చూద్దాం... పారాక్వాట్ డైక్లోరైడ్.. నాన్--సెలెక్టివ్ కాంటాక్ట్ హెర్బిసైడ్. అంటే.. ఏదో ఒక రకం కలుపు మొక్కనో లేదా ఏవో కొన్ని రకాల కలుపు మొక్కల్నో నిర్మూలించడానికి ఉద్దేశించింది కాదు. ఇది తాకిన అన్ని ఆకుపచ్చ మొక్కల కణజాలాలను చంపుతుంది లేదా దెబ్బతీస్తుంది. వేగంగా పనిచేసే రసాయనం. ఇలాంటి కలుపు మందులు పారిశ్రామిక ప్రాంతాల్లో, రోడ్ల పక్కన చెట్లు, గడ్డిని నియంత్రించడానికి.. తేయాకు, పత్తి, బంగాళాదుంపలు తదితర పంటల్లో కలుపు మొక్కలను తొలగించడానికి పయోగిస్తారు. ఇటువంటి గడ్డి మందులు మొక్కల కణ త్వచాలను నాశనం చేయడం ద్వారా, కిరణజన్య సంయోగక్రియకు అంతరాయం కలిగించడం ద్వారా ఆ మొక్కలు ఎండిపోయేలా చేస్తాయి. దీనివల్ల గంటల్లోనే మొక్కల భాగాలు వేగంగా, స్పష్టంగా ఎండిపోతాయి, వాడిపోతాయి. పారాక్వాట్‌ను గడ్డి, పెద్ద ఆకులతో కూడిన కలుపు మొక్కలను వేగంగా నాశనం చేయడానికి విస్తృతంగా ఉపయోగిస్తారు.

### 1964 నుంచి వాణిజ్యపరంగా ఉత్పత్తి

పారాక్వాట్ డైక్లోరైడ్ గడ్డి మందుకు 140 సంవత్సరాలకు పైగా చరిత్ర ఉంది. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగంలో ఉన్న, వివాదాస్పదమైన కలుపు మందులలో ఒకటి. 19వ శతాబ్దం చివరలో మొదటిసారిగా సంశ్లేషణ చేయబడినప్పటికీ, కలుపును చంపే దీని సామర్థ్యాన్ని 20వ శతాబ్దం మధ్యలో మాత్రమే గుర్తించారు. ఆస్ట్రియన్ రసాయన శాస్త్రవేత్తలు హ్యూగో వీడెల్, ఎం. రస్సోలు 1882లో మొదట అయోడైడ్ ఉప్పుగా సంశ్లేషణ చేశారు. 1955లో ఇంగ్లాండ్‌లోని ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఐసిఐ) శాస్త్రవేత్తలు వ్యవసాయ రసాయనంగా దాని సామర్థ్యాన్ని గుర్తించారు. 1962 నుంచి వాణిజ్య పరంగా ఉత్పత్తి చెయ్యటం ?ర్?రంభమైంది. 1964 మొదట అమెరికాలో పురుగుమందుగా ఉపయోగించడానికి నమోదైంది. 1970 దశకం చివరలో మెక్సికన్ గంజాయి పొలాలపై పారాక్వాట్‌ను అమెరికా స్ప్రే చేయించింది. 1985లోజూన్‌లో వెండింగ్ మెషిన్ ద్వారా విక్రయించిన పానీయాలలో ఈ రసాయనం కలవటం ఫలితంగా కనీసం 10 మంది మరణించారు.

### 2007లో నిషేధించిన ఈయూ

అమెరికా 1978లో పారాక్వాట్‌ను అధిక విషపూరిత స్వభావం కారణంగా గుర్తించి, పరిమితంగా వాడే పురుగుమందుగా వర్గీకరించింది. 1980--90 దశకాల్లో అనేక దేశాలు దీన్ని నియంత్రించటం ప్రారంభించాయి. పారాక్వాట్ వల్ల ప్రజారోగ్యానికి తీరని హాని జరుగుతోందని స్వీడన్, తదితర ఐరోపా దేశాలు పట్టుబట్టటంతో 2007లో యూరోపియన్ యూనియన్ నిషేధించింది. ప్రస్తుతం చైనా (దేశీయ వినియోగం మాత్రమే), బ్రెజిల్, థాయిలాండ్‌తో సహా 70కి పైగా దేశాల్లో పారాక్వాట్ గడ్డి మందు వాడకాన్ని నిషేధించాయి లేదా దశలవారీగా వాడకాన్ని నిలిపివెయ్యటానికి నిర్ణయాలు తీసుకున్నాయి. అయినప్పటికీ అమెరికాతో పాటు భారత్ సహా అనేక అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ఇప్పటికీ విస్తృతంగా ఉపయోగిస్తూనే ఉన్నారు.

### అమెరికాలో త్వరలో ఉత్పత్తి నిలిపివేత

పారాక్వాట్ గడ్డి మందు ప్రభావానికి గురైన వారికి పార్కిన్సన్స్ వ్యాధి వస్తోందని నమ్ముతున్నారు. దీని తయారీదారులపై ప్రస్తుతం అమెరికాలో వేలాది వ్యాజ్యాలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జూన్ నాటికి పారాక్వాట్ గడ్డి మందు తయారీని నిలిపివేస్తానని సింజెంట బహుళ జాతి కంపెనీ ప్రకటించినట్లు ద గార్డియన్‌లో తాజాగా కథనం ప్రచురితమైంది. ఈ నిర్ణయం ప్రజారోగ్యంలో ఒక మైలురాయి వంటిదని ఫ్లోరిడా యూనివర్సిటీలోని ఫిక్సెల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ మైఖేల్ ఓకున్ వ్యాఖ్యానించారు. యూరప్ దేశాలు సహా అనేక దేశాలు నిషేధించినప్పటికీ అమెరికాలో సోయాబీన్స్, పత్తి, మొక్కజొన్న, ద్రాక్ష, పిస్తా, వేరుశనగ వంటి ఎన్నో పంటల్లో ఇప్పటికీ దీన్ని వాడుతూనే ఉన్నారు.

### భారత్‌లో పరిస్థితులు



భారతదేశంలో పారాక్వాట్ డైక్లోరైడ్ వాడకాన్ని నిషేధించాలన్న డిమాండ్ ప్రబలంగా ఉంది. దీన్ని ఉపయోగించడానికి జాతీయ స్థాయిలో అనుమతి ఉంది. అయినప్పటికీ.. దీని అత్యధిక విషపూరిత స్వభావం, దీన్ని తాగటం ద్వారా ఆత్మహత్య చేసుకునే వారి సంఖ్య పెరుగుతుండటంతో ఒడిషా, కేరళ వంటి రాష్ట్రాలు నిషేధించాయి. ఒడిశా రాష్ట్రంలో ?రాక్వాట్ అమ్మకం, పంపిణీ, వాడకంపై నిషేధం కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం 2023 చివరిలో నిషేధించింది. ప్రతి ఆరు నెలలకోసారి నిషేధాన్ని పొడిగిస్తోంది. కేరళ గతంలో నిషేధాన్ని అమలు చేసింది. కానీ, పురుగుమందుల తయారీదారులు చట్టబద్ధంగా సవాలు చేసిన తర్వాత 2022లో దాన్ని రద్దు చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పారాక్వాట్ విష ప్రభావంతో వందలాది మంది మరణిస్తున్నందున దీన్ని నిషేధించాలని పిటిషనర్లు కోరుతున్నారు. కలుపు మందుపై మీ వైఖరేమిటో వివరించమని హైకోర్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది.

### 9 పంటలకే అనుమతి

పారాక్వాట్ కలుపు మందును టీ, కాఫీ, పత్తితో సహా తొమ్మిది నిర్దిష్ట పంటలపై మాత్రమే ఉపయోగించడానికి కేంద్ర క్రిమిసంహారకాల బోర్డు రిజిస్ట్రేషన్ కమిటీ అనుమతించింది. అయితే, దేశంలో 25 రకాల పంటలపై ఉపయోగించబడుతున్నట్లు పెస్టిసైడ్ యాక్షన్ నెట్‌వర్క్ ఇండియా సర్వే నివేదికలు సూచిస్తున్నాయి. ఇలా వాడటం భారతీయ క్రిమిసంహారకాల చట్టాన్ని ఉల్లంఘించటమే. భారత దేశంలో 1,500 కంటే ఎక్కువ తయారీ యూనిట్లు పారాక్వాట్‌ను ఉత్పత్తి చేయడానికి లైసెన్స్ పొందగా, వీటిలో 35 ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం నియమించిన అనుపమ్ వర్మ కమిటీ 2015లో పారాక్వాట్‌ను సమీక్షించి, 'కఠినమైన పరిమితులు', మెరుగైన ప్యాకేజింగ్ పద్ధతులు పాటిస్తూ వినియోగాన్ని కొనసాగించడానికి అనుమతించింది. అయితే ఈ చర్యలు సమర్థంగా అమలు కావటం లేదని నిపుణులు వాదిస్తున్నారు.

### సైనైడ్ కన్నా ప్రమాదకరం

వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలు పారాక్వాట్‌ను 'సైనైడ్ కంటే ప్రమాదకరమైనది' అని అభివర్ణిస్తున్నారు. ఎందుకంటే దీనికి విరుగుడు లేదు. అందువల్ల పొలాల్లో దీన్ని పిచికారీ చేసే క్రమంలో దాని విషప్రభావానికి గురైన వారు లేదా దీన్ని క్షణికావేశంలో తీసుకున్న వారికి చికిత్స చేసి రక్షించటం కష్టసాధ్యమైంది. దీంతో మరణాలు రేటు పెరుగుతోంది. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వంటి వైద్య సంఘాలు దీన్ని వెంటనే పూర్తిగా నిషేధించాలని డిమాండ్ చేస్తున్నాయి.

### దేశవ్యాప్తంగా నిషేధించాలి

పారాక్వాట్ వంటి అత్యంత విషతుల్యమైన వ్యవసాయ రసాయనాల వాడాకాన్ని వదిలించుకోవడానికి, వాటి వల్ల కలిగే హానిని నిలువరించటానికి పనిచేస్తున్నాం. క్లోర్‌పైరిఫోస్, పురుగుమందులు, అలాగే అట్రాజిన్, పారాక్వాట్ డైక్లోరైడ్ కలుపు మందులపై అధ్యయనం చేశాం. పారాక్వాట్‌ను 9 పంటల్లో వాడటానికి ప్రభుత్వ అనుమతి ఉంటే 25 పంటల్లో వాడుతున్నట్లు మా అధ్యయనంలో తేలింది. దీన్ని వాడే క్రమంలో చాలా మంది దీని విషప్రభావానికి గురై ప్రాణాలు కోల్పోతున్నారు. దీన్ని క్షణికావేశంలో తాగి ఆత్మహత్యల పాలవుతున్న రైతులు, రైతు కూలీల సంఖ్య కూడా చాలా ఎక్కువగా ఉంది. ప్రాథమికంగా ప్రాణాలను చంపడానికి రూపొందించబడిన పురుగుమందుల దీర్ఘకాలిక పరిణామాలను రైతులు, వినియోగదారులు అర్థం చేసుకోవాలి. పురుగుమందుల హానికరమైన ప్రభావాలపై శాస్త్రవేత్తలు మరింత పరిశోధన చేయాలి. విధాన నిర్ణేతలు కూడా తమ అవగాహనను పెంచుకోవాలి. రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం ఇచ్చి ఈ విష రసాయనాలను నియంత్రించడంపై దృష్టి పెట్టాలి. వాతావరణ మార్పుకు ప్రధాన కారకాల్లో విధ్వంసక పురుగుమందులు కూడా ఉన్నాయి. అత్యంత విషతుల్యమైన పారాక్వాట్ గడ్డి మందును దేశవ్యాప్తంగా నిషేధించాలి.

# ఫిట్స్‌కి సర్జరీ అవసరమా?


## పిల్లల పెంపకం

మా బాబుకి రెండో సంవత్సరంలో ఫిట్స్ మొదలయ్యాయి. అప్పటి నుంచి తరచుగా వస్తున్నాయి. నాలుగేళ్లు రకరకాల మందులు వాడాము. మొదట్లో మందులకు ఈ ఫిట్స్ కంట్రోల్ అయ్యాయి. కొంతకాలానికి మళ్లీ తీవ్రం అయ్యాయి. మళ్లీ డాక్టర్‌కి చూపించాం. మందులు స్టార్ట్ చేశాం. ఆరు నెలల పాటు ఫిట్స్ రావడం ఆగిపోయింది. నాలుగు నెలల నుంచి మళ్లీ వస్తున్నాయి. ఈఈజీ, ఎంఆర్‌ఐ చేయించాం. మందులు ఇచ్చారు. ఈ మందులు వాడిన తర్వాత అపెలెప్సీ సర్జరీ చేయాల్సిన అవసరం ఉంటుందని చెప్పారు. మరికొన్ని టెస్టులు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. వాటిని బట్టి సర్జరీ ఎలా చేయాలనేది నిర్ణయమవుతుందని డాక్టర్ చెప్పారు. ఒక వయసు తర్వాత ఈ మూర్ఛ వ్యాధి పోతుందని కుటుంబ సభ్యులు చెప్పారు. దీని కోసం సర్జరీ అవసరమా?



ప్రత్యామ్నాయం లేదా? ఫిట్స్ (మూర్ఛ వ్యాధి) అరుదుగా వస్తుంది. జ్వరం ఎక్కువగా వచ్చినప్పుడు పిల్లలకు ఫిట్స్ వస్తాయి. ఇవి మూడు నుంచి అయిదు సంవత్సరాల వయసులో వాటంతటవే తగ్గిపోతాయి. కానీ, కొందరిలో పుట్టినప్పటి నుంచి తరచుగా ఫిట్స్ రావడం చూస్తుంటాం. వీటిని అపెలెప్సీ అంటారు. ఈఈజీ, ఎంఆర్‌ఐ పరీక్షలు సాధారణంగా చేస్తారు. జన్యు లోపాలు, ఇన్ఫెక్షన్లు, మెదడు నిర్మాణంలో లోపాలు, మెదడులో ట్యూమర్లు పెరగడం, మెదడులో రక్తస్రావం కావడం వల్ల ఫిట్స్ వస్తాయి. కొంతమంది పిల్లల్లో ఈ మూర్ఛ వ్యాధి మందులకు తగ్గిపోతుంది. డాక్టర్లు ఈఈజీ పరీక్ష చేసిన తర్వాత ఎప్పుడు మందులు ఆపాలో చెబుతారు. కానీ 20 నుంచి 30 శాతం మంది పిల్లల్లో మందులు వాడినా ఫిట్స్ కంట్రోల్ కావు. దీనిని 'డ్రగ్ రిఫ్రాక్టరీ ఎపెలెప్సీ' అంటారు. ఇలాంటి పిల్లలను లాంగ్ టర్మ్ మానిటరింగ్ చేయాల్సి రావొచ్చు. రెండు, మూడు రోజులపాటు నిరంతరం ఈఈజీ తీస్తాం. దీని ద్వారా ఫిట్స్ ఎప్పుడు, ఏ భాగంలో మొదలవుతున్నాయి? ఎలాంటి ఫిట్స్ వస్తున్నయో గుర్తిస్తాం. దాని తర్వాత ఎంఆర్‌ఐ, అవసరమైన ఇతర పరీక్షలు కూడా చేయిస్తాం.ఈ అన్ని పరీక్షల ఆధారంగా ఫిట్స్ మెదడులో ఏ భాగం నుంచి వస్తున్నాయో నిర్ధారణ అవుతుంది. అలాగే మెదడులో ఫిట్స్ మొదలయ్యే భాగంలో ఉన్న సమస్య కూడా అర్థమవుతుంది. ఆ తర్వాత.. మెదడు నిర్మాణంలో లోపాలు ఉంటే సరిచేస్తారు. మెదడులో సమస్యకు కారణమైన భాగాన్ని తొలగిస్తారు. అప్పుడు ఫిట్స్‌ని తగ్గించవచ్చు. ఎక్కడ సమస్య ఉందో తెలిసినప్పుడు మెదడుకు శస్త్ర చికిత్స చేస్తాం. కానీ కొందరిలో ఎక్కడ సమస్య ఉందో కచ్చితంగా తేలదు. అప్పుడు రకరకాల న్యూరో మాడ్యులేషన్ చికిత్సలు చేయాల్సిన అవసరం పడుతుంది. వగల్ నెర్వ్ మాడ్యులేషన్, డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ వంటి చికిత్సలతో ఫిట్స్‌ని నివారించడానికి, ఉపశమనం కలిగించడానికి అవకాశం ఉంది. మీ బాబుకు ఉన్న సమస్యకు కారణం ఆధారంగా చికిత్స చేస్తారు. లక్షణాల ఆధారంగా చికిత్స చేయరు. అధిక జ్వరం వచ్చినప్పుడు పిల్లల్లో ఫిట్స్ కామన్‌గానే వస్తాయి. అన్నీ ఒకే రకమైనవి కావు. వాటి కారణాలు కూడా వేర్వేరుగా ఉంటాయి. కాబట్టి కొందరికి వెంటనే తగ్గదు. చికిత్స దీర్ఘకాలం చేయాల్సి రావొచ్చు. కొందరికి ఆపరేషన్ అవసరం పడొచ్చు. మీ బాబుకి డాక్టర్లు చెప్పిన పరీక్షలన్నీ చేయించండి. ఏది అవసరమో డాక్టర్లు చెబితే అదే చికిత్స చేయించండి. బంధువులు, ఇతరులు చెప్పినట్టు వాళ్లకు తెలిసిన పిల్లలకు జరిగిన చికిత్స మీ బాబుకి సరిపోకపోవచ్చు.

# రోజూ గుప్పెడు పిస్తా పప్పును స్నాక్స్‌గా తింటే ఎన్నో ఉపయోగాలు



చాలా మంది ఇష్టంగా తినే ఆరోగ్యకరమైన గింజల్లో పిస్తా పప్పు ఒకటి. వీటిలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అనేకం ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో, ఎక్కువ సమయం ఆకలి కాకుండా చేయడంలో పిస్తా పప్పు ఎంతో సహాయపడుతుంది. రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి పిస్తా పప్పు చాలా చక్కగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పిస్తా పప్పు తృప్తి కలిగించే ఆహారమని వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అయితే వీటిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది కనుక వీటిని మితంగా తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. అలాగే పిస్తా పప్పును తీసుకోవడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

### గుండె ఆరోగ్యానికి..

పిస్తా మొక్క ఆధారిత ప్రోటీన్ కు మంచి మూలం. సుమారు 28 గ్రాముల పిస్తా పప్పులో 6 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. శాకాహారులకు పిస్తా ప్రోటీన్ కు మంచి మూలమని చెప్పవచ్చు. అలాగే వీటిలో శరీరానికి అవసరమయ్యే తొమ్మిది రకాల అమైనో ఆమ్లాలు కూడా ఉంటాయి. వీటిలో మెగ్నీషియం కూడా మంచి పరిమాణంలో ఉంటుంది. గుండె స్పందనను నియంత్రించడంలో, కండరాలకు విశ్రాంతి ఇవ్వడంలో, నరాల పనితీరును మెరుగుపరచడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. అలాగే నిద్రకు ముందు వీటిని తీసుకోవడం వల్ల వీటిలో ఉండే మెగ్నీషియం కారణంగా మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా పిస్తాను తీసుకోవడం వల్ల కండరాల నొప్పులు కూడా తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. పిస్తాలను స్కిన్నీ నట్స్ అని కూడా పిలుస్తారు. ఎందుకనగా ఇతర గింజలతో పోలిస్తే వీటిలో తక్కువ క్యాలరీలు ఉంటాయి. వాల్‌నట్స్, మకాడామియా వంటి నట్స్ తో పోలిస్తే అదే క్యాలరీలతో వీటిని ఎక్కువ పరిమాణంలో తీసుకోవచ్చు.

### బరువు తగ్గేందుకు..

పిస్తాలో ఉండే ఫైబర్ వల్ల ఎక్కువ సమయం ఆకలి అవ్వకుండా ఉంటుంది. దీంతో బరువు కూడా తగ్గవచ్చు. అలాగే రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడంలో కూడా ఇవి సహాయపడతాయి. పిస్తాలో ల్యూటిన్, జియాక్సాంతిన్ వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి వయసు పెరగడం వల్ల వచ్చే కంటి సమస్యల నుండి రక్షించడంలో దోహదపడతాయి. పిస్తాను తీసుకోవడం వల్ల హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరిగి రక్తహీనత తగ్గుతుంది. వీటిలో జింక్, విటమిన్ ఇ వంటి పోషకాలు ఉంటాయి. శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇవి సహాయపడతాయి. చర్మ సంరక్షణలో కూడా పిస్తా దోహదపడుతుంది. వీటిలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి.

### ఎంత మోతాదులో తినాలంటే..

ఇలా అనేక రకాలుగా పిస్తా పప్పు ఆరోగ్యానికి మేలు చేస్తుందని, రాత్రి సమయంలో స్నాక్స్ గా తినడానికి ఇవి ఎంతో చక్కగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు. అయితే వీటిని రోజుకు 10 నుండి 12 పప్పుల మోతాదులో మాత్రమే తీసుకోవాలి. వీటిని అతిగా తీసుకోవడం వల్ల బరువు పెరగడం, అజీర్ణం వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అలాగే ఉప్పు లేని పిస్తా పప్పులను తీసుకోవడం మంచిది. ఉప్పు ఉన్న పిస్తా పప్పు రక్తపోటు ఉన్న వారికి అంత మంచిది కాదు. అలాగే వీటిలో ఆక్సలైట్స్ ఉంటాయి కనుక మూత్రపిండాల్లో రాళ్లు ఉన్న వారు వీటిని మితంగా తీసుకోవడం మంచిది. పిస్తా పప్పును రోజు వారి ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని అనేక పోషకాలు అందుతాయని వీటిని క్రమం తప్పకుండా తీసుకునే ప్రయత్నం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.



# కాస్త చల్లబడండి



శీతాకాలం ముగిసింది. ఎండాకాలం మొదలైంది. వాతావరణం మారినప్పుడు శరీర అంతర్గత వ్యవస్థలు బాహ్య వాతావరణానికి అనుగుణంగా మారడానికి ప్రయత్నిస్తాయి. శీతాకాలం నుంచి వేసవికి మారినప్పుడు కొందరికి ఇమ్యూనిటీ పవర్ తగ్గడంతో రోగాల బారిన పడతారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, జ్వరం వస్తాయి. ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకునేందుకు మారుతున్న సీజన్‌కి తగ్గట్టు రోగనిరోధక శక్తిని పెంచుకోవడానికి ఆహారం, హైడ్రేషన్‌పై దృష్టి పెట్టాలి. వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ, డీహైడ్రేషన్ బారినపడతారు. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా పెరిగినప్పుడు శరీర రోగనిరోధక శక్తి బలహీనపడుతుంది. అందుకే వేసవిలో ఫుడ్ పాయిజనింగ్, బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు వస్తుంటాయి. కాబట్టి ఈ కాలంలో రోగనిరోధక శక్తి పెంచుకోవడానికి కొన్ని చిటాలు పాటిస్తే సరిపోతుంది. ఉసిరి, నిమ్మ, నారింజ వంటి సిట్రస్ జాతి పండ్లు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే జామపండ్లు ఎక్కువగా తినాలి. వైరస్ నుంచి బయటపడేందుకు జింక్ ఉన్న బాదం పప్పు, జీడిపప్పు, గుమ్మడి గింజలు, వాల్ నట్స్ తీసుకోవాలి. ఇక శరీర బలం కోసం పప్పులు, గుడ్లు, పనీర్ వంటి ప్రొటీన్లు అధికంగా ఉండేవాటిని ఆశ్రయించాలి. పెరుగు లేదా పులియబెట్టిన ఆహారం తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి పొట్ట ఆరోగ్యంగా ఉంటుంది. వేసవికాలంలో చెమట ఎకువగా పడుతుంది. ఇది డీహైడ్రేషన్, తకువ రక్తపోటు, అలసట, తలనొప్పి, వడదెబ్బకు దారితీస్తుంది. ఈ సమస్యలు రాకుండా నీరు తాగడం చాలా ముఖ్యం. రోజులో కనీసం 3-4 లీటర్ల నీరు తాగాలి. కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, మామిడి పన్నా, మజ్జిగ వంటి సహజ పానీయాలు తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. ఖాళీ కడుపుతో చల్లని నీరు తాగితే గొంతు నొప్పి రావొచ్చు. కాబట్టి, గోరువెచ్చని నీరు తాగడం మంచిది. మీతో పాటే ఒక వాటర్ బాటిల్ ఉంచుకోండి.

